వేదములు

# వేదాంత సిద్ధాంత కౌముది



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్
www.freegurukul.org


సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్థికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123


" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

**http://www.new.dli.ernet.in**



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, ఓజసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీమతే రామానుజాయ నమః



ఆంధ్రానువాదముతో కూడిన

# వేదాన్త సిద్ధాన్త కౌముదీ

(రామానుజ సిద్ధాంతము నంతను సంగ్రహముగా తెలుపును)

అనువాదక - ప్రకాశకులు :

## గోపాలాచార్య.

**1986** సం॥

మూల్యం రూ 8-00

# విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. | జీవ పరిచ్ఛేదము | 1 |
| 2. | జడ పరిచ్ఛేదము | 21 |
| 3. | ఈశ్వర పరిచ్ఛేదము | 30 |

# పరిచయము

దర్శనములలో రత్నమనదగు "ఎమ్బెరుమానార్ దర్శనము లోకవ్యాప్తము కావలెనను ఆశతో అనేక నగరములలో పండిత సభల నేర్పరచియు, ఆసభలలో నుపన్యసించు పాటవము గల పండిత ప్రకాండులు తయారగుటకు వారి సెలవదినములలో శిక్షాశిబిరముల నిర్వహించుచు, అందన్వయించు నవకాశములేని వారికా విషయము ల ననుభవించుటకు తగిన చిన్న చిన్న గ్రంథములను గురు-శిష్య సంభాషణ నాటిక ఉపన్యాసములరూపములలో రచించి స్వల్పమూల్యమున కందజేయుచు యథాశక్తి ప్రచారము సాగించబడుచున్నది శ్రీరామానుజదర్శనము సుకరముగా తెలియుటకును దానియందాదరము కలుగుటకును పండితుల కుపయోగపడునట్లు "సర్వదర్శన సంగ్రహ" మను పేరుతో పెద్ద గ్రంథమును సామాన్యులకొరకు నాటక శైలిలో జీయర్ జైత్రయాత్రా శబరీ, ప్రహ్లాదచరిత్ర, గజేంద్రమోక్షము, రామానుజదర్శన విశిష్టత, తిరుప్పావై, మంత్రరాజ మహాత్మ్యము వైష్ణవుడవు కాగోరుదువా, మొదలగు చిన్న చిన్న గ్రంథములు రచింపబడి అందరకు నందచేయ బడినవి భక్తినివేదన పత్రిక ముఖముగ అనేక కఠినమైన విషయములు అత్యంత సులభశైలిలో సంవాదరూపముగా రచింపబడినవి. ప్రస్తుతము పూర్వాచార్యులు వాక్యరూపముగా రచించిన చిదచిదీశ్వర తత్త్వత్రయ మను చిన్న గ్రంథమునకు వీలైనంత సులభ శైలిలో ఆంధ్రానువాదము రచింపబడి సమర్పింపబడుచున్నది. దీనిని భాగ్యశాలులు పరిశీలించి విశిష్టతత్త్వము నెఱుంగుదురుగాక.

శ్రీమతే రామానుజాయ నమః

# వేదాంతసిద్ధాంతకౌముదీ.

1. నిఖిల వేదాంత ప్రసిదాని తత్వాని త్రీణి.

అన్ని వేదాంతములయందును ప్రసిద్ధములగు తత్వములు మూడు.

2 చిద చిదీశ్వర భేదాత్.

చిత్తు, అచిత్తు, ఈశ్వరుడు.

3. అత్ర చిచ్ఛబ్దేన జ్ఞాన ముచ్యతే.

ఇచ్చట చిచ్ఛబ్దమునకు జ్ఞానమని యర్థము.

4. తచ్చ ద్వివిధం.

అచిత్తు రెండువిధములు.

5. ధర్మి ధర్మ భేదాత్.

ధర్మియనియు, ధర్మమనియు.

6. తత్ర ధర్మీ జీవః.

ధర్మి జీవుడు.

7. తదాశ్రితం జ్ఞానం ధర్మః.

జీవుని పొందిన జ్ఞానము ధర్మమనబడును.

8 యద్వా చిత్త్వం చేతనత్వం.

చిత్త్వమనగా చేతనత్వమనియు జెప్పనొప్పు.

9 తచ్చ జ్ఞానాశ్రితత్వే సత్యణుత్వం.

అది జ్ఞానము నాశ్రయించినది అణువు.

10. అణుత్వ నిర్దేశా దీశ్వరే నాతివ్యాప్తిః

అణుత్వమును జెప్పుటవలన ఈశ్వరునియం దతివ్యాప్తి లేదు.

11. లక్షణస్య త్రీణి దూషణాని సంతి.

లక్షణముకు మూడు దోషములుగలవు

12. అవ్యాప్తి రతివ్యాప్తి రసంభవశ్చేతి.

అవ్యాప్తి అతివ్యాప్తి అసంభవము.

13. తత్ర లక్ష్యైక దేశావృత్తిత్వ లక్షణస్యావ్యాప్తిః. యథా జీవానాం బద్ధత్వం.

లక్షణము లక్ష్యమందంతటను వర్తింపకుండట అవ్యాప్తి. ఉదాహరణము జీవులకు బద్ధత్వము లక్షణమన్నచో-

14. అలక్ష్యేలక్షణగమనమతివ్యాప్తిః తేషామేవ జ్ఞానవత్వం.

లక్షణము లక్ష్యాంతరమందుగూడ వర్తించుట అతివ్యాప్తి. ఉ. జీవులే జ్ఞానము గలవి. అది పరమాత్మయందును ఉన్నది గదా!

15. లక్ష్యే క్వాప్యవర్తన మసంభవః. యథా తేషామేవ విభుత్వం.

లక్షణము లక్ష్యమం దెంతమాత్రమును వర్తింపకుండట అసంభవము. ఉ. జీవులు విభువులనుట.

16. స చాయం చేతనో జీవశబ్దే నాభిదీయతే.

ఈ చేతనుడు జీవశబ్దముచే చెప్పఁబడుచున్నాడు.

17. నను జీవస్యాణుత్వే కిం మానమితిచే దుచ్యతె.

ఓయీ! జీవుడణువనుటకు ప్రమాణ మేమి? యన చెప్పుచున్నాడు.

18. ఏషోఽణు రాత్మా చేతసా వేదితవ్యః

ఈయణుస్వరూపుడగు ఆత్మ మనస్సుచే తెలియదగినవాడు.

19. బుద్ధేర్గుణే నాత్మగుణేన చైవ హ్యారాగ్రమాత్రో హ్యవరోఽపి దృష్టః.

బుద్ధిగుణముచేతను ఆత్మగుణముచేతను సూది మొనమాత్రుడై కొద్దివాడై చూడబడుచున్నాడు. జీవుని బుద్ధి వస్తుతః విభువైనను, సంసారదశయందు కర్మచే సంకుచితమైన దగుటచే ఆ సంకుచిత బుద్ధి పరిమాణమే జీవునకుండుటచే బుద్ధేఃగుణేన అణుః ఆత్మగుణేన చ అణువు అని తాత్పర్యము.

20 వాలాగ్ర శతభాగస్య శతధా కల్పితస్య చ జీవో భాగస్స విజ్ఞేయః స చానంత్యాయ కల్పతె.

వాలాగ్రమును నూరు భాగములుగ జేసి, అందొకభాగమును మరల నూరు భాగములుగ జేయగా నందొక భాగము జీవపరిమాణము. ఇట్టి జీవు లనంతములు. వాలమనగా దువగింజకుండు పొడుగైన కొస.

21. ఇత్యాది శ్రుతి స్మృతిభిః జీవస్యాణుత్వమధ్యవ సీయతే.

ఈమొదలగు శ్రుతి స్మృతులచేత జీవున కణుత్వము నిశ్చయింప బడినది.

22. న చ తస్యాణుత్వే సర్వాంగీణ సుఖానుపపత్తిరితి వాచ్యం.

జీవు డణువగుటచే సర్వావయవములకు సుఖ మెట్లని యనకుము.

23. తదాశ్రితస్య జ్ఞానస్య విభుతయా తద్వ్యాప్త్యా తదు పపత్తేః.

జీవగతమైన జ్ఞానము విభువగుటచే సర్వత్ర వ్యాపించునదగుట వలన సిద్ధించును.

24. అతఏవ సౌభర్యాదేః కాయవ్యూహో ప్యుపపద్యతే.

కనుకనే సౌభరి మొదలగువార లనేక శరీరములను ధరించుట తగి యున్నది.

25. స చాయం జీవో నిత్యః.

ఆ యీ జీవుడు నిత్యుడు.

26. అనిత్యత్వే కృతహానా కృతాభ్యాగమ ప్రసంగాత్.

అనిత్యత్వమువలన చేసినకర్మ నశించుటయు, చేయనికర్మ యనుభవించుటయు సంభవించును గనుక.

27. నష్టో జీవః జాతో జీవ ఇతి ప్రతీతేః కాగతి రితిచేత్.

జీవుడు నశించినాడు పుట్టినాడు అను ప్రతీతికి గతి యేమియనిన.

28. దేహ సంయోగ వియోగ నిబంధనా సా ప్రతీతిరితి బ్రూమః.

(జీవునకు) దేహసంబంధమువలన నుత్పత్తియు, దేహత్యాగము వలన నాశమును ప్రతీతికి కారణములని చెప్పుచున్నాము.

29. అన్యథా "న జాయతే మ్రియతే వా కదాచి న్నాయం భూత్వా భవితా వా న భూయః".

అటులగానిచో "ఒకప్పుడును జీవుడు పుట్టుటలేదు. చచ్చుటలేదు. కల్పాదియందును కల్పాంతమందును గూడ నున్నవాడు.

"అజో నిత్య శ్శాశ్వతోఽయం పురాణో ।
న హన్యతె హన్యమానే శరీరె ॥"

ఈజీవుడు పుట్టనివాడు, నిత్యుడు, శాశ్వతుడు, పురాణుడు శరీరము నశించినను, నశించనివాడు.

30. ఇత్యాది శ్రుతివిరోధాపత్తేః.

(జీవు డనిత్యుడనిన) ఈమొదలగు శ్రుతులు విరోధించును.

31. సుఖాది వైచిత్ర్యాత్ప్రతిశరీరం భిన్నః.

విచిత్రములైన సుఖాదులను కలిగియుండుటవలన ప్రతిశరీరమం దును వేరైనవాడు.

32. అభిన్నత్వే బంధమోక్ష వ్యవస్థానుపపత్తేః.

భిన్నములు కానిచో బంధము మోక్షము అను వ్యవస్థ సంభవించదు

33. స చ బద్ధ ముక్త నిత్యభేదాత్ త్రివిధః

ఆజీవుడు బద్ధుడు, ముక్తుడు, నిత్యుడు అను భేదముచే మూడు విధములు.

34. తత్ర కర్మపశ్యత్వేన బద్ధత్వం.

కర్మకు స్వాధీనుడగుటవలన బద్ధుడు.

35. కర్మ చ పుణ్యపాపాత్మక మాత్మనిష్ఠం సుఖదుఃఖాది పలప్రదాయ్యనాది చ.

కర్మయు పుణ్యపాపరూపము ఆత్మనిష్ఠయు సుఖ దుఃఖాది ఫల ములనిచ్చునది, అదిలేనిది.

36 బద్ధో ద్వివిధః. బుభుక్షు ముముక్షు భేతాత్.

బద్ధులు రెండువిధములు. బుభుక్షులు, ముముక్షులు.

37. కర్మజన్య సుఖదుఃఖానుభవేచ్ఛుర్బుభుక్షుః.

కర్మవల్లనైన సుఖదుఃఖముల ననుభవించు కోరికగలవాడు బుభుక్షువు.

38. కర్మజన్యత్వోక్త్యా మోక్షసుఖానుభవితరి ముక్తాదౌ నాతిప్రసంగః.

కర్మవలన బుట్టుటను చెప్పుటచే మోక్షసుఖానుభావియగు ముక్తుడు మొదలగువానియం దతిప్రసంగములేదు.

39. బుభుక్షురపి ద్వివిధః అర్థకామపరో ధర్మపరశ్చేతి.

బుభుక్షువుకూడా రెండువిధములు. అర్థకామపరుడు, ధర్మపరుడు అని.

40. అర్థకామపరో నాస్తికః.

అర్థకామపరుడు నాస్తికుడు.

41. ధర్మపర స్త్వాస్తికః

ధర్మపరుడు ఆస్తికుడు.

42. జ్యోతిష్టోమాది సాధ్య స్వర్గాది సుఖకామిత్వం బుభుక్షుత్వం.

జ్యోతిష్టోమాదులచే బొందదగిన స్వర్గాది సుఖమును గోరుట బుభుక్షుత్వము.

43. జ్ఞానైకసాధ్య సుఖకామిత్వం ముముక్షుత్వం.

జ్ఞానముచేతనే సాధ్యమైన సుఖమునుకోరుట ముముక్షుత్వము.

44. సాధ్యాంతేన బుభుక్షు వ్యావృత్తిః.

జ్ఞానైకసాధ్య-అనుటచేత ముముక్షువునకు బుభుక్షువుకంటె భేదము చెప్పబడినది.

45. తస్య కర్మజన్య సుఖకామిత్వాత్

అబుభుక్షువు కర్మవలన బుట్టిన సుఖమును కోరదను గనుక.

46. సచ ద్వివిధః కైవల్యపరో భగవత్పరశ్చేతి.

ముముక్షువు రెండువిధములు. కైవల్యపరుడు, భగవత్పరుడు అని.

47 తత్ర కేవలాత్మోపాసకస్య ఆత్మైకానుభవః కైవల్యం.

తన ఆత్మనుపాసించువానికి గలిగిన ఆత్మానుభవమే కైవల్యము.

48. ఆత్మప్రాప్తేః తత్ప్రకృతిసంబంధ పూర్వకత్వేన మోక్షశబ్దేన వ్యపదేశః.

ఆత్మప్రాప్తియు ప్రకృతిసంబంధమును మిక్కిలి విడిచియుండుట వలన మోక్షశబ్దముచే నిర్దేశింపబడును.

49 న చ కేవలాత్మానుభవస్య అపురుషార్థత్వాత్ కథం తదుపాయ ప్రవృత్తిరితి వాచ్యం.

కేవలాత్మయొక్క యనుభవము పురుషార్థము కాకపోవుటవలన ఆ యుపాయమును గూర్చి యేల ప్రయత్నమనకుము.

50. ఆత్మనోప్యానంద గుణకత్వేన విశిష్టాత్మానుభవస్య స్వర్గాద్యపేక్షయా విశిష్టఫలకత్వేన పురుషార్థత్వానపాయాత్.

ఆత్మయును ఆనందము కలవాడగుటచేత ఆనందగుణయుక్తమైన ఆత్మానుభవము స్వర్గాదుల యనుభవముకంటె నధికఫల మిచ్చునది కావున పురుషార్థత్వ హాని కలుగదు.

51. స్థూల సూక్ష్మరూప శరీరత్యాగ పూర్వక భగవత్సాక్షాత్కార జనిత నిజస్వరూపావిర్భావ పూర్వక భగవత్కళ్యాణ గుణానుభవజనిత తత్కైంకర్య సామ్రాజ్య ప్రాప్తిః భగవత్ప్రాప్తిః.

స్థూల సూక్ష్మములగు శరీరములను విడచి, భగవత్సాక్షాత్కారమున నిజస్వరూపమును (భగవత్సారూప్యమును) గైకొని భగవంతుని కళ్యాణగుణముల ననుభవించుచు, భగవత్ కైంకర్య మనెడి సామ్రాజ్యమును బొందుట, భగవత్ప్రాప్తి యనబడును.

52. తత్పరశ్చ ద్వివిధః. భక్తప్రపన్న భేదాత్.

భగవత్పరుడు రెండువిధములు. భక్తుడు, ప్రపన్నుడు.

53. తత్ర నిత్య నైమిత్తిక విహిత కర్మానుష్ఠాన జనిత నిరతిశయ ప్రీతిరూపాపన్న తైలధారావదవచ్ఛిన్న స్మృతిసంతానరూపోపాయవాన్ భక్తః.

శాస్త్రవిహితములగు నిత్య నైమిత్తిక కర్మల నాచరించి నందున నిరతిశయ ప్రీతి రూపమగు తైలధారవలె నెడతెగని స్మృతిసంతాన రూపోపాయము గలవాడు భక్తుడు.

54. సర్వోపాయ పరిత్యాగ పూర్వక భగవచ్చరణారవిందైక శరణవరణవాన్ ప్రపన్నః.

సర్వోపాయములను విసర్జించి, భగవంతుని చరణ కమలములే రక్షకములని ప్రపత్తిని జేయువాడు ప్రపన్నుడు.

55. తత్ర భక్తి ప్రపత్త్యోః శక్త్యశక్తీ అధికారి విశేషణే ఇతి కేచి దాహుః.

శక్తియుండిన భక్తి లేనియెడల ప్రపత్తిని జేయవలయును. అని కొందరందురు.

56. స్వస్వరూప యాథాత్మ్య ప్రతిపత్తిః ప్రపత్త్యధికారి విశేషణం.

స్వస్వరూపముయొక్క వాస్తవ జ్ఞానమును కలిగియుండుట ప్రపత్త్యధికారి విశేషణం.

57. స చ దృప్తార్తభేదాత్ ద్వివిధః.

అప్రపన్నుడును దృప్తుడనియు ఆర్తుడనియు రెండువిధములు.

58. తత్రభగవచ్చరణార విందాతి రిక్త సాధన రాహిత్య జ్ఞానపూర్వక భగవదేకోపాయత్వమధ్యవసిత్వా నిర్భరత్వాను సంధానవాన్ దృప్తః.

భగవంతుని పాదపద్మములకంటె వేరుసాధనము లేదను జ్ఞానము కలవాడై, భగవంతుని పాదములనె ముఖ్యోపాయముగా నిశ్చయించి నిశ్చింతగా నుండువాడు దృప్తుడు.

59. తాపత్రయ దవానల పరివృత సంసారాటవీమధ్య నివాస జనిత క్లేశాతిరేకేణ భగవచ్చరణారవింద ప్రాప్తిలక్షణ దివ్యసరః ప్రవేశ త్వరాన్వితః ఆర్తః

తాపత్రయమనెడి కారుచిచ్చుచే చుట్టబడిన సంసారమనెడి అడవియందు నివసించుటవలన గలిగిన దుఃఖాతిశయముచే భగవచ్చరణారవింద ప్రాప్తియనెడి దివ్యసరస్సును ప్రవేశించు త్వరతో గూడినవాడు ఆర్తుడు.

60. నను భగవద్గుణానుభవస్య పురుషార్థత్వం కథం.

ఓయీ! భగవద్గుణానుభవము పురుషార్థ మెట్లగును.

61. ఆన్యానందానుభస్య అన్యార్థత్వాయోగాత్.

భగవంతునియందున్న ఆనందానుభవము చైత్యుని ఆనందానుభవము మైత్రునకు పురుషార్థముకానట్లు జీవునికెట్లు పురుషార్థమగును.

62. ప్రత్యుత దుఃఖహేతుత్వాత్.

విచారించిన దుఃఖహేతువగును.

63. కథంతరాం తత్కైంకర్యవస్య పురుషార్థత్వం.

ఆభగవంతుని కైంకర్యమెట్లు పురుషార్థమగును.

64. సేవాశ్వవృత్తి రాఖ్యాతేతి అన్యకింకరత్వస్య లోకే దుఃఖరూపత్వ దర్శనాత్ ఇతిచేత్సత్యం.

"సేవావృత్తి సునకవృత్తి" అని చెప్పండినది. అన్యసేవ అనునది దుఃఖరూపముగా కనబడుచుండుటచేత ఎట్లు పురుషార్థమని అనగూడదు నిజమే.

65. అప్రాప్త విషయె సర్వమిదం దృష్టం. ప్రాప్తవిషయె తు న తథా.

తనకభిమతముగాని విషయమందు నీవు చెప్పినదంతయు నుండును. గాని తనకు ఆవశ్యకమైన విషయమందు అటులుండదు.

66. సత్పుత్రాది మహారాజ్యాభిషేకేన సత్పుత్రాదె రానందా తిశయ దర్శనాత్

ఉత్తముడగు తండ్రికి గలిగిన మహారాజ్యాభిషేకముచేత ఉత్తముడగు కుమారునికి ఆనందాతిశయము గలుగును గదా.

67. కాముకస్య కామినీ విషయె వస్త్రభూషణ ప్రసక్చందనాద్యలంకార క్రియాకర్తృత్వ లాభాతిరిక్త పురుషార్ధాప్రతీతేశ్చ.

కామము గలవానికి ప్రియురాలునకు వస్త్రము ఆభరణములు పుష్పమాలిక గంధము మొదలగు అలంకారములను తెచ్చి యిచ్చుటకంటె వేరు పురుషార్థము (ప్రయోజనము) న్నట్లు తోచదు గదా.

68. ప్రాప్తవిషయత్వంచ నిరతిశయానురక్తి విషయత్వం ప్రాప్త విషయమగుట అనగా మిక్కిలి ప్రేమకు పాత్రమై యుండుట.

69. తచ్చ భగవతి జ్ఞానిన స్సంభవతి. జ్ఞానిన్యపి భగవతః।

అట్టిప్రేమ భగవంతుని విషయమై జ్ఞానికి కలుగుచున్నది. జ్ఞాని విషయమైకూడా భగవంతునికిని కలుగుచున్నది.

70. ప్రియోహి జ్ఞానినోఽత్యర్ధ మహం-స చ మమప్రియః ఉదారా స్సర్వ ఎవై తే, జ్ఞానీ త్వాత్మైవ మే మతం" ఇత్యాది స్మరణాత్.

"జ్ఞానియగువానికి నేను మిక్కిలి ప్రియుడను అట్టివాడు నాకున్ను మిక్కిలి ప్రియుడు. వెనుక చెప్పబడిన వీరందరు నాకు దాతలె, జ్ఞాని యన్నచో నాకు ఆత్మే, అని నా తాత్పర్యము" అనిగదా భగవంతుడు చెప్పుచున్నాడు.

71. యత్తు అవిద్యా నివృత్తి ర్ముక్తిరితి. తన్న.

అజ్ఞానము నివర్తించుటయే ముక్తియని కొందరందురు. అది సరియైనది గాదు.

72. ఘటధ్వంస స్యేవా విద్యాన్నివృత్తేః స్వతః పురుషార్థత్వా సంభవాత్.

స్వతః పురుషార్థముకాని అవిద్యాధ్వంస మోక్షమన్నచో ఉదాసీనమైనకుండ నాశమున్ను పురుషార్థము కావలెను.

73. 'యదప్యేక వింశతి దుఃఖధ్వంసో మోక్ష' ఇతి తదప్యయుక్తం. తస్యాసుఖాత్మకత్వేన అపురుషార్థత్వాత్ సుఖాసాధనత్వాచ్చ.

ఇరువదియొక్క దుఃఖములు పూర్తిగా నశించుటయే ముక్తియని కొందరనుచున్నారు,

ఇరవై యొక్క దుఃఖములనగా కన్ను, చెవి మొదలగు అయిదు ఇంద్రియములున్ను మనస్సున్ను ఈ ఆరు ఇంద్రియములవల్ల కలుగు జ్ఞానము లారున్ను వీటిచే గ్రహింపబడు ఆరు విషయములున్ను దేహము సుఖము దుఃఖము అయియున్నవి. వీటి నాశమే మోక్షమని, అదియును సరికాదు. సుఖ స్వరూపము కానందున సుఖమునకు సాధనమై యుండకపోవుటచేతనున్ను.

74. ముక్తః భగవత్ప్రాప్తిరూప ముక్తిరసానుభవశీలః.
ముక్తుడనగా- భగవంతుని పొందుట అనే మోక్షానందమును అనుభవించువాడు.

75. తథాహి-భక్తి ప్రపత్త్యన్యతరోపాయానుష్ఠాన సుప్రీతో భగవా నస్య చేతనస్య అనాది దుస్తర పుణ్య పాప రూపాఽవిద్యా నివృత్తి పూర్వకం ఆర్చిరాది మార్గేణ తమసః పరస్తా దవస్థిత విరజా సద్యుత్తరణ పూర్వక పరమపద దేశవిశేష ప్రాప్తిం సంపాద్య స్వస్వరూప-రూప గుణ విభూతి విశిష్ట స్వానుభూతి పూర్వక నిత్య కైంకర్య రసానుభవ శీలం కరోతి, స ఏవ ముక్తః ॥

అది యుక్తమై యున్నది గదా- భక్తి ప్రపత్తులలో నొకదాని నాచరించుట వలన మిక్కిలి ప్రీతుడై భగవంతుడు ఆదిలేనిదిన్ని దాటుటకు శక్యముగానిదిన్ని అగు పుణ్య పాప స్వరూపమగు అవిద్యను తొలగించి ప్రకృతి మండలమునకు మీదనున్న విరజానదిని దాటిన తరువాత రాతగిన పరమ పదమను దివ్య దేశమును అర్చరాది మార్గముద్వారా పొందింపచేసియే జీవునికి తన స్వరూపము దివ్యమంగళదేహము కల్యాణ గుణములు విభూతులు అను వీటితోగూడిన తనను అనుభవించుటచే ప్రాప్తమైన నిత్యకైంకర్య రసమును ఎవనిని అనుభవించు వానినిగా జేయునో అట్టి జీవుడే ముక్తుడని చెప్పబడును.

76.1)తదుక్తం॥ శ్లో॥ సత్సంగా ద్భవనిస్పృహో గురుముఖా
చ్ఛ్రీశం ప్రపద్యాత్మవాన్ ।
ప్రారబ్ధం పరిభుజ్య కర్మశకలం ప్రక్షీణకర్మాంతరః।
న్యాసా దేవ నిరంకుశేశ్వరదయానిర్లూనమాయాన్వయో॥
హార్దానుగ్రహ లబ్ధమధ్య దమనిద్వారా ద్బహిర్నిర్గతః॥
2) ముక్తో ఽర్చిర్దిన పూర్వపక్ష షడుదఙ్మాసాబ్ద వాతాంశుమ।
ద్గ్లౌర్విద్యు ద్వరుణేంద్ర ధాతృమహిత స్సీమాంత
సింధ్వాప్లుతః ।
శ్రీవైకుంఠముపెత్యనిత్య మజడం తస్మిన్ పరబ్రహ్మణ
స్సాయుజ్యం సమవాప్య నందతి సమం తేనైవ ధన్యః
పుమాన్॥

అనగా. సత్సహవాసమువలన సంసారమునందు విరక్తి గలవాడై, ఆచార్యద్వారా శ్రియఃపతిని గురించి ప్రపత్తిచేసి ఆత్మలాభము గలవాడై ప్రారబ్ధ కర్మను ఖండఖండముగా అనుభవించి, నష్టమగు తదితర కర్మలు గలవాడై, ప్రపత్తివల్లనే అడ్డులేని ఈశ్వర కృపాద్వారా భేదించబడిన ప్రకృతి సంబంధము గలవాడగుచూ, హృదయాంతర్వర్తియగు సర్వేశ్వర కటాక్షముచే మధ్యనాడీ మార్గముద్వారా ఁయటు వెడలిన ముక్తుడు, 1 అర్చిస్సు- 2 దినము- 3 శుక్లపక్షము- 4 ఉత్తరాయణమాసములు, 5 సంవత్సరము, 6 వాయు- 7 సూర్య- 8 చంద్ర- 9 మెరుపు- 10 వరుణ-

11 ఇంద్ర- 12 బ్రహ్మ అనువారలచేత వారివారి లోకములలో క్రమముగా పూజింపబడుచూ, ప్రకృతిమండలమును దాటి మీద నున్న విజరా నదియందు స్నానమునుచేసి, నిత్యమైనదిన్ని స్వయం ప్రకాశమగు పరమ పదమును పొంది, అచ్చట పరమాత్మ సాయుజ్యమును బడసి ఆపరమాత్మతో పరమానందమును అనుభ వించుచుండును. అని శ్లోకార్థము. ఇట్లు పెద్దలగు ఆచార్యులు ఆనతిచ్చిరి గదా ! (ఈ రెండు శ్లోకములను ప్రతినిత్యమున్ను పేకుపనే ఉన్నవారు ఉన్నట్లు అనుసంధించవలెను.)

77. తథాచ నిశ్శేష నివృత్త కర్మవత్వం ముక్తలక్షణం.

కాగా- పుణ్యపాపములు లేశమైనను మిగలకుండా పూర్తిగా పోయి యుండుట ముక్తుని లక్షణమై యున్నది.

78. సంసారిచేతనస్యాప్యనుబవపక్షీణ యత్కించిత్కర్మ వత్వేనా తివ్యాప్తి వారణాయ నిశ్శేషేతి.

బద్ధునకు అనుభవముచే కొన్ని కర్మలు నశించినను పూర్తిగా కర్మ నాశము లేకపోవుటచే, వానికంటె ముక్తునకుగల భేదము కనపర్చ బడినది.

79. కర్మ ప్రాగభావా సమానకాలీన కర్మనివృత్తిమత్వం తదర్థః.

కర్మ పూర్తిగా నశించిన తరువాత ముందు కర్మయొక్క అంటు కొంచమైనను లేకుండుట. అని దానికి అర్థము.

80. కర్మాత్యంతాభావవత్వే సతి చేతనత్వం నిత్యత్వం.

ఎల్లప్పుడును కర్మసంబంధమే లేని చేతనుడు నిత్యుడు అని నిత్య లక్షణము.

81. బద్ధముక్తవారణాయ సత్యన్తమ్.

యెప్పుడు కర్మసంబంధమే లేని అననిచో అనగా చేతనత్వం మాత్రం చెప్పినచో నిత్యులకు బద్ధ ముక్తులకంటె భేదము తెలియ జేయబడదు.

82. అచిద్వ్యావృత్తయే విశేష్యం.

అచిత్తునకు యెప్పుడు కర్మానుభవము లేకపోయినను చేతనుడు కానందున దానికంటె నిత్యులకుండు భేదము కనపర్చబడినది.

83. న చ భగవత్యతివ్యాప్తి రితి వాచ్యం. శేషత్వే సతీత్యపి విశేషణీయత్వాత్.

అయ్యా! భగవంతుడుకూడా ఇట్టివాడగుటచేత ఈలక్షణము అతనికి కూడా యున్నదే అనిన శేషత్వముకూడా గలిగియుండ వలయును అని అభిప్రాయము.

84. నిత్యా, అనంత గరుడ విష్వక్సేనాదయః.

నిత్యులగువారు అనంత గరుడ విష్వక్సేనాదులు.

11 ఇంద్ర- 12 బ్రహ్మ అనువారలచేత వారివారి లోకములలో క్రమముగా పూజింపబడుచూ, ప్రకృతిమండలమును దాటి మీద నున్న విజరా నదియందు స్నానమునుచేసి, నిత్యమైనదిన్ని స్వయం ప్రకాశమగు పరమ పదమును పొంది, అచ్చట పరమాత్మ సాయుజ్యమును బడసి ఆపరమాత్మతో పరమానందమును అనుభ వించుచుండును. అని శ్లోకార్థము. ఇట్లు పెద్దలగు ఆచార్యులు అనతిచ్చిరి గదా। (ఈ రెండు శ్లోకములను ప్రతినిత్యమున్ను వేకువనే ఉన్నవారు ఉన్నట్లు అనుసంధించవలెను.)

77. తథాచ నిశ్శేష నివృత్త కర్మవత్వం ముక్తలక్షణం.

కాగా- పుణ్యపాపములు లేశమైనను మిగలకుండా పూర్తిగా పోయి యుండుట ముక్తుని లక్షణమై యున్నది.

78. సంసారిచేతనస్యాప్యనుభవపక్షీణ యత్కించిత్కర్మ వత్వేనాతివ్యాప్తి వారణాయ నిశ్శేషేతి.

బద్ధునకు అనుభవముచే కొన్ని కర్మలు నశించినను పూర్తిగా కర్మ నాశము లేకపోవుటచే, వానికంటె ముక్తునకుగల భేదము కనపర్చ బడినది.

79. కర్మ ప్రాగభావా సమానకాలీన కర్మనివృత్తిమత్త్వం తదర్థః.

కర్మ పూర్తిగా నశించిన తరువాత ముందు కర్మయొక్క అంటు కొంచమైనను లేకుండుట. అని దానికి అర్థము.

80. కర్మాత్యంతాభావవత్వే సతి చేతనత్వం నిత్యత్వం.

ఎల్లప్పుడును కర్మసంబంధమే లేని చేతనుడు నిత్యుడు అని నిత్య లక్షణము.

81. బద్ధముక్తవారణాయ సత్యన్తమ్.

యెప్పుడు కర్మసంబంధమే లేని అననిచో౯ అనగా చేతనత్వం మాత్రం చెప్పినచో నిత్యులకు బద్ధ ముక్తులకంటె భేదము తెలియ జేయబడదు.

82. అచిద్వ్యావృత్తయే విశేష్యం.

అచిత్తునకు యెప్పుడు కర్మానుభవము లేకపోయినను చేతనుడు కానందున దానికంటె నిత్యులకుండు భేదము కనపర్చబడినది.

83. న చ భగవత్యతివ్యాప్తి రితి వాచ్యం. శేషత్వే సతీత్యపి విశేషణీయత్వాత్.

అయ్యా! భగవంతుడుకూడా ఇట్టివాడగుటచేత ఈలక్షణము అతనికి కూడా యున్నదే అనిన శేషత్వముకూడా గలిగియుండ వలయును అని అభిప్రాయము.

84. నిత్యాః, అనంత గరుడ విష్వక్సేనాదయః.

నిత్యులగువారు అనంత గరుడ విష్వక్సేనాదులు.

85. కేచిత్తు॥ముక్తస్య శరీరం నాస్తి॥ శ్రు॥ నహవై సశరీరస్య సతః ప్రియాప్రియయో రపహతి రస్తి అశరీరం వా వసంతం న ప్రియా ప్రియే స్పృశతః-ఇతి శ్రుత్యను సారా దిత్యాహుః। తత్తుచ్ఛం॥

ముక్తునకు శరీరమే లేదు. శరీర మున్నంతవరకు సుఖదుఃఖములు వదలవు. శరీరము లేనివానికి సుఖదుఃఖములు సంబంధింపవు. అని శ్రుతి చెప్పుచున్నది. అని కొందర రమచున్నారు. అది సరి కాదు.

86. ప్రియాప్రియ హేతుభూత కర్మకృత దుఃఖబహుళ ప్రాకృత శరీర రాహిత్యేపి భగవదిచ్ఛాధీనా ప్రాకృత శరీరవత్త్వే బాధకాభావాత్.

ప్రియాప్రియములకు కారణమగు కర్మచేగలిగిన సుఖదుఃఖాతిశయ ముగల ప్రకృతిపరిణామ రూపమగు శరీరము లేకపోయినను, ఈశ్వర సంకల్పాధీనమగు దివ్యశరీరము గలిగియుండుటలో ఇబ్బందిలేదు.

87. అన్యథా"స ఏకధా భవతి ద్విధా బవతి-ఇమాన్ లోకాన్ కామా న్నీ కామరూ ప్యనుసంచరన్" ఇత్యాది శ్రుతివి రోధాపత్తేః ॥

అట్లు గానియెడల ఆముక్తుడు ఒక విధముగా (ఒకశరీరముకలవాడు) నగును. రెండువిధముల శరీరములు గలవాడగును. స్వేచ్ఛా

రూపము గలవాడై కల్యాణగుణములను అనుభవించుచూ యీ లోకములను పరమాత్మ ననుసరించి సంచరించుచూ, అని చెప్పెడి శ్రుతులకు విరోధము వచ్చును.

88. అత్ర భగత ఇవ శ్రియోపి విభుత్వం కేచి దూచిరే.

ఇచ్చట భగవంతునకువలె లక్ష్మికిగూడా విభుత్వము (సర్వ వ్యాప్తిని) కొందరు చెప్పిరి.

89. అణుత్వ మేవా స్మదాచార్యాః.

అణుపరిమాణమునే మన యాచార్యులు చెప్పిరి.

90. సచాయం చేతన స్స్వతో భగవత శ్శేషభూతః. "దాస భూతాస్స్వత స్సర్వే హ్యాత్మానః పరమాత్మన" ఇత్యాది ప్రమణాను సారాత్.

సమస్తాత్మలు స్వయముగానే పరమాత్మకు శేషభూతులు గదా ! అను ప్రమాణమును బట్టి - జీవుడు పరమాత్మకు స్వయముగా శేషభూతుడై యున్నాడు.

91. యేత్వాహుః. అవిద్యావచ్ఛిన్నం చైతన్యం జీవ ఇతి తె ప్రష్టవ్యాః - కిమవిద్యా జీవః - ఉతచైతన్యం - యద్వోభయం - ఉతసంబంధః.

అవిద్యావచ్ఛిన్నమగు చైతన్యము జీవుడని కొందరనుచున్నా
వారిని కొంచెము ప్రశ్నించవలసి యున్నది. అవిద్య జీవు
లేక చైతన్యము జీవుడా-లేక రెంటినా- లేక సంబంధము జీవుడా-

92. నాద్యః జడత్వాపత్తేః,న ద్వితీయః తస్య బ్రహ్మభిన
త్వేఽద్వైత హానిః, అభిన్నత్వే బ్రహ్మణోపి దుఃఖిత
పత్తిః. నతృతీయఃఉభయస్యప్రత్యేకానతిరేణో క్తదో
తాదవస్థ్యాత్ - న తురీయః తస్య స్వరూపాత్మకత్వే
సత్యత్వే సంసారాపత్తేః- అతిరిక్తత్వే ద్వైతభం
అసత్యత్వే స్వరూప నివృత్తిరేవ స్వస్య మోక్షఇత
యాతం.

మొదటిపక్ష మనుచితము- జడము కావలసివచ్చును. రెండవదిన్నీ
యుక్తముగాదు. అది బ్రహ్మకంటె వేరగునేని అద్వైతమునకు
భంగము వచ్చును. అభిన్నమగునేని బ్రహ్మకుకూడా దుఃఖప
రాకతప్పదు. మూడవదిన్ని బాగుగలేదు. ఉభయము ప్రత్యేకప
కంటె వేరుకాదు గనుక వెనుకటి దోషములు వారించనేరవు
నాలుగవది యెంతమాత్రము సందర్భించదు యేమన అ
బ్రహ్మస్వరూపమే అను పక్షమందు-సత్యమగునెడల సంసారమ
తప్పకనే యుండును. బ్రహ్మస్వరూపము కాదన్నచో అద్వైత
మునకు భంగము గలుగును. అది అసత్యమన్నచో స్వస్వరూప
నాశమే మోక్షమనక తప్పదు.

# జ డ ప రి చ్ఛే ద ము

93. తథా చాలం మోక్షోపయోగితయా జ్ఞానాది సంపాదనే నేతి సంక్షేపః.

కాగా ముక్తిసాధనముగా జ్ఞానాదులను సంపాదించుటయందు యెవరికి ప్రవృత్తియుండక పోవలసివచ్చును. ఇంతటితో చాలును.

94 ఇతి శ్రీకృష్ణగురు చరణారవింద మిళిందేన శ్రీనివాసదాసేన విరచితాయాం వేదాంత సిదాంత కౌముద్యాం చిత్పరిచ్ఛేదః.

ఇట్లు శ్రీకృష్ణమార్యగురు పాదారవింద భక్తుడగు శ్రీనివాస దాసునిచే రచింపబడిన వేదాంత సిద్ధాంత కౌముదియను ప్రబంధమందు జీవపరిచ్ఛేదము ముగిసెను

## అథాచిన్నిరూప్యతే

95. జ్ఞానశూన్యత్వ మచితో లక్షణం.

ఇక పిమ్మట అచిత్తు చెప్పబడుచున్నది. అచిత్తనగా జ్ఞానములేనిది.

96. తచ్చ ద్వివిధం జడమజడంచేతి జడమపిద్వివిధం మిశ్రసత్వం సత్వశూన్యంచేతి.

జడమని అజడమని అది రెండు తెరగులయి యున్నది. జడము కూడా మిశ్రసత్వమనిన్ని సత్వశూన్యమని రెండు విధములై యున్నది.

97. తత్ర సత్వశూన్యః కాలః. మిశ్రసత్వం ప్రకృతిః.

వాటిలో సత్వములేనిది కాలము. ప్రకృతియనునది మిశ్రసత్వమై యున్నది.

98. సా చాచేతనా నిత్యా సతతవికారాస్పదా చ.

ఆ ప్రకృతి జ్ఞానములేనిదై నిత్యమై యెల్లప్పుడు వికారముల కాధారమైయుండును.

99. "దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా" అచేతనా పరార్థా చ నిత్యా సతత విక్రియా "అజామేకాం లోహిత శుక్ల కృష్ణాం" - ఇత్యాదికం తత్ర ప్రమాణం ద్రష్టవ్యం.

భగవంతుని తనకు లీలాపరికరముగా నిర్మించ బడినది. సత్వరజస్తమోగుణ మయమైయున్న నామాయ (అనగా ప్రకృతి) దాట శక్యము గాదుగదా అది జ్ఞానములేనిదై పరోపయోగియై నిత్యమై యెల్లప్పుడు వికారము గలదిగా యుండును.

ప్రకృతి యనునది-పుట్టుకలేనిదై ఒక్కటియై రజస్సత్వతమస్సులు కలిగియుండును. అనే వాక్యములను ప్రకృతిని తెలియజేయు ప్రమాణములనుగా చూచుకొనవలయును.

100. తయా చ ప్రకృత్యా మహాన్ జన్యతే. సాత్వికరాజస తామస భేదా త్స త్రివిధః.

ఆ ప్రకృతిచేతనే మహత్తు అను నొక యవస్థ గలుగుచున్నది. ఆమహత్తు అను వికారము సాత్వికమని రాజసమని తామసమని మూడుతెరగులయి యున్నది.

101. మహత శ్చాహంకారః, స చ త్రిధా- స్వాతిక రాజస తామస భేదాత్.

మహత్తునుండి అహంకారమను వికారము పుట్టుచున్నది. అదిన్ని సాత్వికమనిన్ని రాజసమనిన్ని తామసమనిన్ని, మూడు తెరగులై యున్నది.

102. తత్ర రాజసాహంకారసహకృతా త్తామసాహంకారా చ్ఛబ్దత న్మాత్ర జాయతె.

వాటిలో రాజసాహంకార సహాయముగల తామసాహంకారము వల్ల శబ్దతన్మాత్ర గలుగుచున్నది.

103 తయా చాకాశః స చ శబ్దగుణకః అనిత్యశ్చ.

శబ్దతన్మాత్రచే ఆకాశము గలుగును. అది శబ్దగుణముగలదై అనిత్యమై యుండును.

104 తస్మాద్వా ఏతస్మా దాత్మన ఆకాశ స్సంభూతః ఇతి శ్రుతేః.

ఆ యీ ఆత్మవల్లనే ఆకాశము పుట్టుచున్నది. అనెడు వేదము ప్రమాణము.

105 తేన చ స్పర్శతన్మాత్రా జాయతే. తయా చ వాయుః స చ శబ్దస్పర్శగుణకః.

ఆ ఆకాశముచేత స్పర్శతన్మాత్ర పుట్టును. దానిచేత వాయువు పుట్టును. అది శబ్దస్పర్శగుణములుగలదై యుండును.

106 తేన చ రూపతన్మాత్రా - తయా చ తేజః. తచ్చ శబ్దస్పర్శ రూపగుణకం.

ఆ వాయువుచేత రూపతన్మాత్రయున్ను, దానిచేత తేజస్సున్ను కలుగును. అది శబ్దస్పర్శ రూపగుణములు గలది.

107 తేన చ రసతన్మాత్రా - తయా చ జలం తచ్చ శబ్ద స్పర్శరూపరసగుణవత్.

ఆ తేజస్సుచేత రసతన్మాత్రయున్ను, దానిచేత జలమున్ను గలుగును. ఆ జలము శబ్ద స్పర్శ రూప రసములు గలది యగును.

108 తేన చ గంధతన్మాత్రా - తయా చ పృథివీ.

ఆ జలముచేత గంధతన్మాత్రయున్ను దానిచేత భూమియున్ను పుట్టుచున్నది.

109 సా చ శబ్ద స్పర్శ రూప రస గంధవతీ.

అది శబ్దస్పర్శ రూప రస గంధములు గలది.

110 ఏవం రాజసాహంకార సహకృతా త్సాత్త్వికాహంకారాత్ ఘ్రాణ రసన చక్షు శ్శ్రోత్ర త్వఙ్మనాంసీంద్రియాణి తద ధిష్ఠాన దేవతా శ్చోత్పద్యంతే.

ఈ రీతిగా రాజసాహంకార సహాయముగల సాత్త్వికాహంకారము వలన ఘ్రాణము-రసము-చక్షుస్సు- శ్రోత్రము- త్వక్కు - అను ఆరు ఇంద్రియములున్ను, వాటి అధిష్ఠాన దేవతలున్ను పుట్టుచున్నవి.

111 వాగాది కర్మేంద్రియాణి రాజసాహంకారా దుత్పద్యంతే ఇతి కేచిత్.

వాక్కు మొదలగు కర్మేంద్రియములు రాజసాహంకారమువల్ల పుట్టుచున్నవని కొందరందురు.

112 తానీమాని ప్రాకృతాని తత్త్వాని చతుర్వింశతిః పంచ వింశో జీవః షడ్వింశః పరమాత్మా ఇతి షడ్వింశతి తత్త్వాధిక్యమితి బోధ్యం.

ఇవి అన్నియు తత్త్వత్రయములో అంతర్భవించి యుండుటవలన అధిక తత్త్వములు కావని తెలియవలయును.

113. ఏతేషాం తత్త్వత్రయాం తర్భావాన్న తత్త్వాధిక్యమితి బోధ్యం

ఇవి అన్నియు తత్త్వత్రయములో అంతర్భవించి యుండుటవలన అధిక తత్త్వములు కావని తెలియవలయును.

114. అజడం ద్వివిధం - నిత్యవిభూతిః - ధర్మభూత జ్ఞానం చేతి.

నిత్యవిభూతి - ధర్మభూతజ్ఞానము అని అజడము రెండు విధములులయి యున్నది.

115. నిత్యవిభూతిర్నామ - శుద్ధసత్త్వాశ్రయః అప్రాకృత దివ్యదేశః సా చ నిత్యా నిత్యవికారాస్పదా.

నిత్యవిభూతియనగా - శుద్ధసత్త్వము గలదియు ప్రకృతి సంబంధములేని దివ్యమగు దేశవిశేషము. అది నిత్యమై - నిత్యమగు వికారములు గలది.

116. తస్యా అజడత్వం స్వతఃప్రకాశత్వం. నిత్యముక్తాది శరీరం అజడాచిన్మయం.

దానికి స్వయముగా ప్రకాశించుటయే అజడత్త్వము. నిత్యులు ముక్తులు మొదలగువారి శరీరము స్వయంప్రకాశమయి అచిన్మయమై యుండును.

117. ధర్మభూతజ్ఞానం చాత్మనో విశేషణభూతం ఘటాది గోచరం జ్ఞానం. తచ్చ సంకోచ వికాసశాలి.

ధర్మభూతజ్ఞానమనగా ఆత్మకు విశేషణమై ఘటాది విషయకమైన జ్ఞానము. అది సంకోచ వికాసములు గలది.

118. బద్ధానాం కదాచి త్సంకోచతే కదాచి ద్వికసతి.

బద్ధజీవుల జ్ఞానము ఒకానొకప్పుడు ముడచుకొనుచుండను. ఒక ప్పుడు ప్రసరించుచుండును.

119. నిత్యముక్తయోస్తు సర్వదా వికాసశాలి.

నిత్యులు ముక్తులు వీరలజ్ఞానము యెప్పుడున్ను వికాసస్వభావము గలదిగానేయుండును.

120. అతస్తయో స్సర్వజ్ఞత్వం

ఇందువల్లనే వీరలు సర్వజ్ఞులయియున్నారు.

121. నను ద్రవ్యస్యైవ సంకోచ వికాస శాలిత్వం సంభవతి, న గుణస్య.

ఓయీ ముడుచుకొనుటయు ప్రసరించుటయు అనునవి ద్రవ్యమగు వాని ధర్మములు గాని గుణధర్మములు కానేరవు గదా.

122. జ్ఞానం చాత్మనో గుణ ఇతి కథం తస్య సంకోచ వికాసశాలిత్వం ఇతిచే త్సత్యం.

ఆత్మగుణమగు జ్ఞానమునకు సంకోచ వికాసములు గలిగియుండు టెట్లు అని ప్రశ్నగూడదు.

123 జ్ఞానస్య గుణత్వే ప్రమాణాభావాత్

జ్ఞానము గుణమనుటలో ప్రమాణము లేదుగనుక.

124 న చ ద్రవ్యాశ్రితత్వాత్ గుణత్వం కపాలరూప ద్రవ్యాశ్రితఘటే వ్యభిచారాత్.

ఒకద్రవ్యము నాశ్రయించి యున్నది గనుక జ్ఞానము గుణమని చెప్పెదమంటివేని కపాలము అను ద్రవ్యము నాశ్రయించి యుండు ఘటము గుణము కానేరదు. గనుక వ్యభిచారమను దోషము తటస్థించును.

125 ప్రజ్ఞా చ తస్మాత్ప్రసృతా పురాణీత్యాది శ్రుత్యా జ్ఞానస్య ప్రసరణరూపావస్థాశ్రయత్వస్య ప్రమాణసిద్ధత్వాత్.

ప్రాచీనమగుజ్ఞానము ఆఆత్మనుండి ప్రసరించినది అనెడు వేద వాక్యములవలన జ్ఞానమునకు అవస్థ గలిగియుండుట ప్రమాణముచే సిద్ధమైయున్నది.

126 అవస్థాశ్రయో ద్రవ్యమితి హి ద్రవ్యలక్షణం.

అవస్థలకు ఆధార (అవస్థలుగలిగియుండుటె) మగుటె అనిగదా ద్రవ్యలక్షణమైయున్నది.

127 ప్రభాప్రభావతో రివ ధర్మధర్మిణోః ద్రవ్యత్వా విశేషేపి ఆశ్రయాశ్రయీభావ నియమః, స్వాశ్రయా దన్యత్ర సంయోగ లక్షణవ్యాప్తి శ్చోపపద్యతే

ధర్మమున్ను, ధర్మియున్ను, రెండుద్రవ్యములయినను వీటిలో ఒకటి మరియొకదానిని ఆశ్రయించే యుండుటయున్ను తన కాధారమగు దానికంటె ఇతరత్ర సంయోగమను వ్యాప్తిగలిగియుండుటయున్ను కాంతి - కాంతిమత్తులగు దీప - తత్ప్రభాదులవలె సిద్ధించి యుండుట న్యాయమైయున్నది.

128 అతఏవావస్థాశ్రయత్వం జీవస్య జ్ఞానద్వారా సంభవతీతి ద్రవ్యత్వోపపత్తిః.

కనుకనే జ్ఞానముద్వారా అవస్థగలిగి యుండుట జీవునకు సంభవించుచున్నది. అందువలన జీవుడు ద్రవ్యస్వరూపుడు. అనునది న్యాయమే.

129 అన్యథా తస్య స్వరూపాన్యథా భావాభావేన ద్రవ్యత్వం నస్యాత్.

అటులగానియెడల జీవునికి స్వరూపమార్పులేదు. గనుక ద్రవ్యస్వరూపుడు కాకపోవలసి యుండును.

130 నన్వస్తు జ్ఞానస్య ద్రవ్యత్వం తథాపితద్ధర్మిణో జ్ఞానత్వే మానాభావ ఇతిచేన్న.

ఓయీ జ్ఞానము ద్రవ్యమైనను, దాని ఆశ్రయము ద్రవ్యమనుట ప్రమాణము లేనందున యుక్తముగాదని శంకపాడదు

131 యోఽయం విజ్ఞానమయః. విజ్ఞానం యజ్ఞం తనుతే సత్యం జ్ఞానమనంతం బ్రహ్మ - ఇత్యాది శ్రుత్రేరేవ మానత్వా దిత్యచిత్పరిచ్ఛేదః

జీవుడు జ్ఞానమయుడు. విజ్ఞానము యజ్ఞమును చేయుచున్నది. బ్రహ్మ సత్యజ్ఞానానంత స్వరూపమనే యీ పలువిధమైన వేదమే ప్రమాణము అయియున్నది. ఇట్లు అచిత్పరిచ్ఛేదము ముగిసినది

## ఈశ్వర పరిచ్ఛేదము

132 అథేశ్వరో నిరూప్యతే

అచిన్నిరూపణమైన తరువాత ఈశ్వరుడు నిరూపించబడుచున్నాడు.

133 జగజ్జన్మాది కారణ మీశ్వరః

ఈశ్వరుడనగా ప్రపంచ సృష్ట్యాదులకు కారణమగువాడు.

134 జగజ్జన్మాది కారణత్వే కిం మాన మితిచేత్

ప్రపంచ సృష్ట్యాది కారణభూతుడని చెప్పుటలో ప్రమాణమేమనిన

135 యతోవా ఇమాని భూతాని జాయంతే - యేన జాతాని జీవంతి, యత్ప్రయం త్యభిసంవిశంతి తద్విజిజ్ఞాసస్వ

తద్బ్రహ్మేతిత్యాది శ్రుతిరేవేతి గృహాణ.

యెవనివలన ఈ భూతములు పుట్టుచున్నవో, పుట్టునవి యెవనిచేత జీవించుచున్నవో ప్రళయమున లయమును పొందుటకు యెవనిని ప్రవేశించుచున్నవో లేక ప్రయంతి=మోక్షవిషయముఅభిసంవిశంతి =లయ విషయము వాని నుపాసించుము వాడే బ్రహ్మ=అను యీ మొదలైన వేదమే ప్రమాణమని తెలిసికొనుము.

136 నను బ్రహ్మణో జగజ్జన్మాది కారణత్వ ముక్తం తచ్చా యుక్తం.

ఓయీ బ్రహ్మము ప్రపంచ సృష్ట్యాదులకు కారణమని చెప్పితివి. అది యుక్తముగా లేదు. యేమనిన.

137 తస్యనిమిత్త కారణత్వే కర్త్రనదిష్ఠితత్వేన ఫలోప ధానా యోగాత్.

ఆతడు నిమిత్త కారణ మంటివేని వేరొక కర్తసహాయము లేనం దున అవలంబించబడనిదో కార్యమును బుట్టించ నేరదు.

138 దండాదేః కర్త్రధిష్ఠితస్యైవ నిమిత్తత్వ దర్శనాత్.

లోకమునందు కర్తచేత నవలంబింపబడు దండాదులు నిమిత్త కారణమైయుండుటను చూచుచున్నాముగదా.

139 కర్తృరూప కారణ త్వాంగీకారో ప్యనుపపన్నః.

బ్రహ్మము కర్తయగు కారణమని చెప్పెదమనునది యుక్తముగాదు

140 ఉపాదానా ద్యుపకరణరహితత్వేన పశ్చోపధానాసంభవాత్.

ఉపాదానము మొదలైన ఉపకరణములు లేకపోవుటచేఁ కార్యమును బుట్టించుట యుక్తమై యుండదు.

141 ఉపాదానాది విశిష్టస్యైవ లోకేకర్తుః పలోపధాయకత్వాత్.

ఉపాదానము మొదలగు కారణసామగ్రిగల కర్తయే లోకమందు కార్యములను బుట్టించుచుండును.

142 న చ ప్రకృతిరేవోపాదాన మస్త్వితి వాచ్యం.

ప్రకృతియే ఉపాదాన కారణము గానాడదా అని చెప్పతగదు.

143 అచేతనస్య ప్రకృత్యుపాదానకత్వేపి చేతనస్య తదయోగాత్.

అచేతనాంశమందు అది ఉపాదానమైనను చేతనాంశమందు (సందర్భించదు) ఉపాదానము కానేరదు.

144 చేతనాచేతన సంఘాతకత్వా జ్జగతః.

జగము చేతనాచేతన సమూహాత్మకమై యున్నది గదా.

145 ఉపాదాన కారణత్వమపి న సంభవతి.

ఈశ్వరునకు ఉపాదాన కారణత్వముగూడా సంభవించదు.

146 కర్త్రనధిష్ఠితస్య ఉపాదానస్య వలోపధానాదర్శనాత్.
కర్తచే నధిష్ఠింపబడని ఉపాదానకారణము కార్యమును గలుగ జేయ దనునది లోకసిద్ధము.

147 తస్యోపాదనత్వే నిర్వికారశ్రుతి విరోధః.
ఈశ్వరునకు ఉపాదాన కారణత్వము జెప్పునెడల నిర్వికారశ్రుతికి విరోధము వచ్చును.

148 మృదాదె ర్వికారాశ్రయతయా ఖలూపాదానత్వం.
మట్టి మొదలగునది వికారమును కలిగియుండుటచేతగదా ఉపాదాన కారణమగుచున్నది.

149 తస్మా జ్జగజ్జన్మాది కారణత్వం బ్రహ్మణి న సంభవతీ తిచేన్న.
అందువల్ల ప్రపంచసృష్ట్యాది కారణత్వము బ్రహ్మకు సంభవించ నేరదు. అని పూర్వపక్షము చేయకూడదు.

150 బ్రహ్మణః కారణత్వ ముపాదానత్వ రూపమేవ.
బ్రహ్మకారణత్వము ఉపాదానత్వ స్వరూపమే యైయున్నది.

151 జనికర్తుః ప్రకృతిరితి సూత్రేణ యతోవేత్యాదౌ ఉపాదాన త్వాంగీకారాత్ ప్రకృతిశబ్దస్యో పాదానపర త్వాత్.

ఉత్పత్తిగల కార్యముయొక్క ఉపాదాన కారణమును తెలియజేయు పదము మీద పంచమీవిభక్తి వచ్చును, (యతః అనునట్లు) అని బోధించు సూత్రముచే పంచమ్యంశమునకు ఉపాదాన కారణత్వమును చెప్పుచుండుటవలన ఉపాదనము బ్రహ్మ కావచ్చును. ప్రకృతిపదము ఉపాదాన కారణమును చెప్పును.

152 న చ కర్తు రుపాదానత్వం లోకే - న దృష్టచరమితి వాచ్యం.

కర్తయగువానికి ఉపాదానకారణము లోకమందెచ్చటను కినపడదని శంకపడదు.

153 లోకే ప్రత్యక్షవిరోధేన కులాలాదౌ తదసంభవేపి పరమం చేతనే విచిత్రశక్తిమతి కర్తృత్వోపాదానత్వయో శ్శ్రుతి సంప్రతిపన్నయో రంగీకారే బాధకా భావాత్.

లోకములో ప్రత్యక్షమునకు విరుద్ధములు గనుక కుమ్మరివాడు మొదలయిన వారి యందు కర్తృత్వమున్ను ఉపాదానత్వమున్ను సంభవించ(నప్పటికిని)క పోయినను, విచిత్రశక్తిగల సర్వేశ్వరుడగు పరమాత్మకు వేదము తెలియజేయుచున్న ఉపాదానత్వకర్తృత్వములు సంభవించుటలో బాధక మేమియు్ని లేదు.

154 అన్యథా తదాత్మానగ్గంస్వయ మకురుత. తదైక్షత బహుస్యాం ప్రజాయేయేత్యాది శ్రుతివిరోధాపత్తేః.

అట్లుకానియెడల ఆపరమాత్మ తనను తానే స్వయముగా సృజించి నది. ఈకార్యాకారముగా బహుస్వరూపము నొందును అని చెప్పే ఈ మొదలయిన శ్రుతులకు విరోధము వచ్చును.

155 కర్తృత్వోపాదనత్వయో ర్విరోదె మానాభావః-సుఖాది కర్తురె వాత్మన స్సుఖాద్యుపాదానత్వాత్.

కర్తృత్వమన్ను ఉపాదానత్వమన్ను విరుద్ధము లనుటలో ప్రమాణము లేదు. సుఖాదికర్తయగు ఆత్మ సుఖాదులకు ఉపాదానమై యున్నదిగదా.

156 న చ నిర్వికార శ్రుతివిరోధః.

అటులైన నిర్వికారశ్రుతికి విరోధమని యనగూడదు.

157 చిదచిద్విశిష్టస్య బ్రహ్మణ ఉపాదన త్వాంగీకారెణ స్వరూపేణ నిర్వికారత్వస్య విశేషణద్వారా వికారాశ్రయత్వస్య చ అభ్యుపగమె విరోధాభావాత్.

చేతనాచేతనములతో గూడిన బ్రహ్మము ఉపాదానమని అంగీకరించుటవలన స్వరూపముతో వికారములు లేకుండుటయున్ను, విశేషణములగు చేతనాచేతనములద్వారా వికారసంబంధమున్ను ఉండుటలో విరోధములేదు.

158 తథాహి- సూక్ష్మచిదచిద్విశిష్టం బ్రహ్మ కారణం, స్థూల చిదచిద్విశిష్టం బ్రహ్మ కార్యం.

అది ఉచితమై యున్నది. సూక్ష్మములగు చేతనాచేతనములతో గూడిన బ్రహ్మము కారణము. స్థూలచేతనాచేతనములతోగూడిన బ్రహ్మము కార్యము. ఇచ్చట సూక్ష్మత్వ-స్థూలత్వములు నామ రూప విభాగానర్హ-తదర్హావస్థలే.

159 సూక్ష్మత్వావస్థాప్త్తిరేవ హి కారణతా.
సూక్ష్మావస్థాప్రాప్తి (సూక్ష్మావస్థనుపొందుటయే కారణత్వము.)

160 స్థూలత్వావస్థాప్త్తిర్హి బ్రహ్మణః కార్యతా.
బ్రహ్మకు కార్యత్వమనగా స్థూలావస్థాప్రాప్తియేగదా.

161 బ్రహ్మణః స్వరూపేణ నిర్వికారత్వేపి విశేషణద్వారా అవస్థాశ్రయత్వేన వికారాశ్రయత్వం సంభవత్యేవ.
బ్రహ్మము తనస్వరూపముతో నిర్వికారమైయున్నను విశేషణములగు చేతనాచేతనములద్వారా అవస్థాశ్రయమై యుండుటవలన వికారాశ్రయమై యుండుట సంభవించును.

162 శ్లో. ఆగంతుకావృథక్సిద్ధో ధర్మో వస్థేతి కీర్త్యతె,
విశేష్యేపి చ వైశిష్ట్యభేదోఽవస్థాంతరాయత ఇతి.
పైగావచ్చునట్టియు అధారమును విడవని ధర్మమే అవస్థయని చెప్పబడును. విశేష్యమగుదానియందు విశేషణములతో గూడి యుండుటచేత వచ్చు భేదము అవస్థాంతర మగునని అర్థము.

163 ఇత్థం కార్యకారణయో రనన్యత్వాత్ విశిష్టాద్వైతసిద్ధిః.

ఈరీతిగా కార్యకారణములకు అభేదముండుటవలన విశిష్టాద్వైతము సిద్ధమగుచున్నది. కారణమైన బ్రహ్మయే-కార్యమగు బ్రహ్మ.

164 విశిష్టయో రద్వైతం-విశిష్టాద్వైతమితివ్యుత్పత్తిః.

విశిష్టములకు అభేదముగనుక విశిష్టాద్వైతమని శబ్దార్థము.

165 నను భేదే ద్వంద్వ ఇత్యనుశాసనాత్ విశిష్టయో రద్వైతే- కథం విశిష్టయో రితరేతరయోగ ఇతిచేన్న.

ఓయీ వస్తువుల భేదమందు ద్వంద్వసమాస మగునని వ్యాకరణమునుబట్టి చూడగా- విశిష్టములకు భేదము లేనియడల ఇతరేతర యోగ ద్వంద్వసమాసము ఎట్లు కుదురును. అని ఆక్షేపణ చేయ రాదు.

166 నీలఘటయో రభేద స్సంసర్గః- సాధర్మ్య వైధర్మ్యాభ్యాంతత్త్వ జ్ఞానం నిశ్శ్రేయసహేతు రిత్యాదివ దుపపత్తేః.

"నీలఘటములకు అభేదము" అనుచోటను "సాధర్మ్య వైధర్మ్యములవలన గలుగు తత్త్వజ్ఞానము మోక్షకారణమని "సాధర్మ్య-వైధర్మ్యాభ్యాం" అనుచోటను ద్వంద్వమువలె యుక్తము. నీల అనగా నీలరూప విశిష్టఘట అనగా ఘటత్వవిశిష్టము. ఈరెండింటిని అభేదమున్నను ద్వంద్వ సమాసమగుటలో బాధకములేదు- అటులనే రెండవ ప్రయోగమునకును గ్రహించవలెను.

107 'సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్' ఇతి సామానాధికరణ్యో పపత్తిః.

ఓ సోమపానార్హుడగు శ్వేతకేతువా ? ఇది-సృష్టిపూర్వమందు సత్తు అయి యున్నది. అను స్థలమందు 'ఇదం సర్వదసౌ లకు' సామానాధికరణ్యము అనగా- ఏకార్థమును (అభేదార్థమును) తెలియ జేయుట గూడా యుక్తమగును.

108 ఇదం పరిదృశ్యమానం చేతనాచేతన విశిష్టం బ్రహ్మ- అగ్రే-సృష్టేః ప్రాక్కాలే-ఏకం 'బహుస్యామితి' సంక ల్పిత బహుత్వ ప్రహాణేన సూక్ష్మత్వేన ఏకరూపతా పన్నం అద్వితీయం కర్త్రంతర నిరపేక్షం సత్-సచ్ఛ బ్దమాత్ర వాచ్యం ఆసీదిత్యర్థః.

కనబడుచున్న నామరూపములుగల చేతనాచేతనములతో గూడి యున్న బ్రహ్మము, సృష్టికి పూర్వకాలమందు- ప్రపంచరూప మగు నానారూపము అగుదును అను తానుచేసిన సంకల్పమునుబట్టి పొందిన బహుత్వమును విడిచివేసి సూక్ష్మముగా నుండుటచేత ఏక రూపత్వము పొంది మరియొక కర్తను అపేక్షించక సత్ అని మాత్రమే చెప్పబడుచూ యున్నది అని అర్థము.

109 న చ విశిష్టాభేదే అన్యోన్య ధర్మసంకరాపత్తిరితి వాచ్యం

విశిష్టమునకు అద్వైతము చెప్పునెడల విశేషణములకు పరస్పర ధర్మసంకరము రావలయునే-అని ఆక్షేపణ గూడదు.

170 నీల పీతాది తంత్వారబ్ధపటె నీలతంతౌ పీతత్వస్య పీత తంతౌ నీలత్వస్య చ సంకరాదర్శనాత్.

నల్లని పచ్చని మొదలగు దారములతో తయారు చేయఁబడిన బట్ట యందుండు నల్లదారమందు పచ్చరూపమున్ను పచ్చదారమందు నల్లని రూపమున్ను కలసి పోవుట లేదుగదా?

171 అతస్సిద్ధం జగదుపాదానత్వం జగత్కర్తృత్వం చైక స్యైవ బ్రహ్మణః

ఇందువల్ల ప్రపంచమును గురించి ఉపాదానకారణమున్ను నిమిత్త కారణమున్ను బ్రహ్మ కావచ్చునని సిద్ధించుచున్నది.

172 అత స్సుష్ఠుక్తం బ్రహ్మణః నిమిత్తో పాదనత్వం

ఇందువలన బ్రహ్మమునకు నిమిత్తోపాదనత్వము బాగుగా అనగా నిరాటంకముగా చెప్పబడినది.

173 ఎతేన బ్రహ్మణో నిమిత్తత్వమాత్ర వాదినో మాధ్వాః ప్రత్యుక్తాః

ఇటుల చెప్పుటచేత బ్రహ్మము నిమిత్తమేగాని ఉపాదానకారణము గాదని చెప్పెడు ద్వైతులున్ను తార్కికులున్ను నిరసింపఁబడిరి.

17 ఉదాహృత శ్రుతివిరోధాత్

వెనుక చెప్పబడిన శ్రుతులు విరోధించునుగాన

175 యేనాశ్రుతం శ్రుతం భవత్యమతం మతం అవిజ్ఞాతం విజ్ఞాతం ఇత్యేక విజ్ఞానేన సర్వవిజ్ఞాన ప్రతిజ్ఞావిరోధాత్

యే బ్రహ్మను వినినయెడల విననిది వినిన ట్లగును. తెలిసినయెడల తెలియని దంతయు తెలిసిన ట్లగును. మననము చేసిన మననము చేయనిది మననము చేసిన ట్లగును. అని చెప్పు ఏకవస్తుజ్ఞానముచేత సమస్తవస్తుజ్ఞానము గలుగునను ప్రతిజ్ఞకు విరోధమున్ను కలుగుటచేతను.

176 యథాసౌమ్యైకేన మృత్పిండేన సర్వం మృణ్మయం విజ్ఞాతం స్యాద్వాచారంభణం వికారో నామధేయం మృత్తికేత్యేవ సత్యమిత్యాదినా ప్రతిపాదిత మృద్ఘటాది దృష్టాంతానుపపత్తేశ్చేతి.

ఓశ్వేతకేతో ఒకమట్టిముద్దను తెలిసికొన్నయెడల దాని వికారములు అన్నియును మన్నే అని తెలియును. అవస్థయున్ను పేరున్ను అను వాటిని వ్యవహారము నిమిత్తమై మృత్పిండము పొందుచున్నది. ఇదియంతయు మృత్పిండముగానే యున్నది. అని ఈ మొదలగు వాటిచేత చెప్పబడు దృష్టాంతములున్ను కుదరవు గనుక.

177 బహుశ్రుతి వ్యాకోచనాదితి యత్కించి దేతత్

అనేక శ్రుతులను విపరీతార్థమును కల్పించవలసియుండుటచేత ఇది ఉచితము కానేరదు.

178 అతఏవ వివర్తోపాదానత్వ వాదినో మాయినోపినిరస్తాః దృష్టాంత విరోధాత్

వివర్తమనగా వెనుకనున్న రూపము నూరకనే అనేక రూపములు కలదిగా కాన్పించుట గనుకనే బ్రహ్మవివరోపదాన కారణమని చెప్పు మాయావాదులు-గూడా నిరసింపబడిరి. దృష్టాంత విరోధము వచ్చును.

179 కించ- అవిద్యాపరిణామాత్మక జగదధ్యాసాధికరణత్వ స్యోపాదానాత్మకత్వే శుక్త్యాదావపి రజతా ద్యుపాదా నత్వ వ్యవహారాపత్తేశ్చ

ఇంతియేగాక అవిద్యా వికారరూపమగు ప్రపంచారోపమునను ఆధారమై యుండుటే ఉపాదానత్వ మనినచో ముత్యపుచిప్ప మొదలగు నవి గూడా వెండి మొదలగువాటికి ఉపాదానము అని గూడా వ్యవహరింప బడవలసి యుండును,

180 సచాయ మీశ్వరః సర్వజ్ఞత్వాది కల్యాణగుణగణవిశిష్టః

ఆ ఈశ్వరుడు సర్వజ్ఞత్వాది కళ్యాణగుణగణములతో గూడి యున్నాడు.

181 య స్సర్వజ్ఞ స్సర్వవిత్ పరాస్య-శక్తి ర్వివిధైవ శ్రూయతే స్వాభావకీజ్ఞాన బలక్రియా చ ఇత్యత్ర స్వాభావత్యనేన ఔపాధిక వ్యావహారిక గుణవాద ప్రత్యుక్తం.

యెవడు సర్వజ్ఞుడో, సర్వమును విశేషముగా తెలుసుకొనుచున్నాడో ఇతనియొక్క శక్తి చాలా గొప్పని నానావిధముగ యున్నది అని వినబడుచున్నది. జ్ఞానము బలము క్రియ ఇవి స్వభావ సిద్ధము అయియున్నది. అను ప్రమాణములలో స్వాభావిక అను పదము చేత-గుణములు ఔపాధికములని వ్యావహారికములని చెప్పెడు వాద ములు నిరాకరింపబడినవి.

182. నను సాక్షి చేతా నిర్గుణః కేవలశ్చేత్యాది శ్రుత్యా బ్రహ్మణో నైర్గుణ్యం ప్రతిపాద్యత ఇతిచేత్ న-

ఓయి, సాక్షియై యున్నాడు జ్ఞానరూపుడు కేవలుడు నిర్గుణుడై యున్నాడు అను వేదముచేత బ్రహ్మకు నిర్గుణత్వము చెప్పబడు చున్నది అని శంక చేయగూడదు.

183 తాదృశశ్రుతేః హేయ గుణ రాహిత్య పరతయా బహుశ్రుతి సంప్రతిపన్న కల్యాణ గుణగణ నిషేదక త్వాయోగాత్.

అనేక శ్రుతులకు సంమతమగు కల్యాణ గుణగణములను అప్రతి నిషేధించు ననునది అసంగతము.

184 "అపహత పాప్మా విజరో విమృత్యు ర్విశోకో విజిఘి త్సోఽపిపాసస్సత్యకామ స్సత్యసంకల్ప" ఇత్యాది ఘటకశ్రుతిభిః బ్రహ్మణి హేయగుణా న్నిషిధ్య

సత్యకామత్వాది కల్యాణగుణ ప్రతిపాదనాత్. గుణ సామాన్యనిషేధో న యుక్తః.

పాపములు లేనివాడు ముదిమి లేనివాడు మృత్యువు లేనివాడు శోకము లేనివాడు ఆకలి లేనివాడు దాహము లేనివాడు సత్యమగు కల్యాణగుణములు గలవాడు సత్యమగు సంకల్పము గలవాడు అని యీమొదలగు శ్రుతులు బ్రహ్మమందు హేయగుణములను నిషేధించి సత్యకామత్వాది రూపమగు కల్యాణ గుణములను తెలియజేయుటచేత గుణముల నన్నిటిని నిషేధించుట యుక్తముకాదు.

185 అపి చ బ్రహ్మణో నిర్గుణత్వే బ్రహ్మపదవాచ్యతా న స్యాత్ నిరతిశయ బృహత్వరూప ప్రవృత్తినిమిత్తా భావాత్.

యింతియేకాక బ్రహ్మ నిర్గుణమని చెప్పేయెడల నిరతిశయమగు బృహత్వమను ప్రవృత్తినిమిత్త ధర్మము లేకపోవుటవలన బ్రహ్మపదముచేత బ్రహ్మ చెప్పబడక పోవలసివచ్చును.

186 నచేష్టాపత్తిః. తథాసతి శక్యభావేన శక్యసంబంధరూప లక్షణాయాఅప్యసంభవేన వేద ప్రతిపాద్యత్వాను పపత్తేః

యిష్టాపత్తి యనకూడదు. అటులైన శక్తిలేకపోవుటచేత శక్యసంబంధరూపమగు లక్షణముగాూడా సంభవించదు గనుక వేదముచేత ప్రతిపాదింప బడకూడదు.

187 ఏతేన అశేష విశేష ప్రత్యనీక చిన్మాత్రమేవ పరమార్థః తదతిరేకి జ్ఞాతృ జ్ఞేయ తత్ కృత జ్ఞానభేదాదికమ్ సర్వం తస్మిన్నేవ కల్పితం మిథ్యాభూతమితి మాయినామ్ ప్రవాదో ప్యమూలః.

యిటుల చెప్పుటచేత సకల విశేషములకు విరోధియగు జ్ఞానమాత్రమే సత్యము. దానికన్న అన్యమగు జ్ఞాతృ విషయము, జ్ఞేయవిషయము అందువలన కలుగు జ్ఞానభేదము యీ మొదలగునవి అన్నియున్ను అజ్ఞానాశ్రిత బ్రహ్మయందే కల్పింపబడినవి. గనుక మిథ్యయై యున్నదని చెప్పు మాయావాదులయొక్క ప్రవాదముగాడా నిర్మూలకమయి యున్నది.

188 చిన్మాత్ర సాధన ప్రమాణాభావాత్.
ప్రమాణము జ్ఞానమాత్రమును సాధించనేరదు.

189. న చ సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మేతి శ్రుతిరేవ తత్ర ప్రమాణమితి వాచ్యమ్.

సత్యము జ్ఞానము అనంతము అయినది బ్రహ్మయను చెప్పువేదమే అందుకు ప్రమాణమై యున్నదని చెప్పగూడదు.

190 తస్యాశ్శ్రుతేః సత్యత్వాది విశేషణ విశిష్ట ప్రతిపాదకత్వేన చిన్మాత్ర పరత్వాభావాత్.

అశ్రుతియనేది సత్యత్వాదిరూపములగు ధర్మములతో గూడిన బ్రహ్మను చెప్పుచున్నదే గాని చిన్మాత్రమును చెప్పనేరదు.

191 న చానృత జడపరిచ్ఛిన్న వ్యావృత్త బ్రహ్మపరా సా
శృతిరితి వక్తుమ్ యుక్తమ్.
అసృత జడభిన్నమయినదిన్ని పరిచ్ఛిన్నభిన్నమయినదిన్ని
అసత్యభిన్నమయినదిన్ని యగు బ్రహ్మయును తెలియజేయుచున్న
దని చెప్పకూడదు.

192 సర్వపదలక్షణాపత్తేః
అన్నిపదములకు లక్షణను కల్పించవలసి యుండునుగదా.

193 అనృతాది వ్యావృత్తేరేవ విశేషత్వేన నిర్విశేషత్వాను
పపత్తేర్దుర్వారత్వాత్.
అసత్యాది భేదమే ఒకవిశేషమైయుండుటచేత నిర్విశేషత్వము
బ్రహ్మమునకు యెంతమాత్రము సిద్ధించనేరదుగదా.

194 యదాచోక్తం భావో యథా తథాఽభావో నిర్విశేషత్వ
బాధకః, అభాధకత్వే భావేపి బాధకత్వ కథా కుతః॥
ఇతి.
అటులనే శాస్త్రిమందు చెప్పియున్నది భావరూపమగు ధర్మము
వలె (నిర్విశేషత్వమును,) అభావరూపమగు ధర్మముకూడా కొట్టి
వేయును. అభావధర్మము కొట్టి వేయదనే యెడల భావరూప ధర్మ
మున్ను కొట్టివేయదు. అని చెప్పవచ్చును. అని శ్లోకార్థము.

195 జ్ఞాతృ జ్ఞేయాదీనాం మిథ్యాత్వే మానాభావాచ్చ.

జ్ఞాతయు జ్ఞేయము మొదలగునవి మిధ్యయనుటయందు ప్రమాణములేదు.

196 న చాద్వితీయ శ్రుత్యా బ్రహ్మవ్యతిరిక్త ద్వితీయ వస్తు నిషేధేన జ్ఞాతృ జ్ఞేయాదీనాం మిధ్యాత్వ సిద్ధిరితి వాచ్యం.

అద్వితీయ శ్రుతిచే బ్రహ్మభిన్నములగు ఈ వస్తువులను నిషేధించుటవలన జ్ఞాత జ్ఞేయము మొదలగునవి మిధ్యగా సిద్ధించునని చెప్పకూడదు.

197 అద్వితీయ శ్రుతేః స్వసదృశ ద్వితీయ నిషేధ పరతయాప్యుక్తత్వాత్.

అద్వితీయ శ్రుతి బ్రహ్మసమానమగు రెండవవస్తువు లేదని రెండవదానిని నిషేధించుచున్నదని చెప్పంయున్నది గదా.

198 న హి లోకే అద్వితీయోఽయం రాజేత్యుచ్యమానే తత్పుత్రకళత్ర జ్ఞాతి గజ రథ తురగ సాధనాదీనాం నిషేధస్సిద్ధ్యతి.

లోకమందు ఈరాజు అద్వితీయుడు అని చెప్పునప్పుడు ఆరాజునకు పుత్రులు భార్య దాయాదులు యేనుగులు గుఱ్ఱములు సాధనములు మొదలగునవి లేవని యర్థము గాదుగదా ?

199 కిం చ జ్ఞాతా మిధ్యా - జ్ఞాతృత్వం మిధ్యా వా.

ఇంతియేగాక జ్ఞాతయగువాడు మిధ్య అనెదరా లేక జ్ఞాతృత్వము మిధ్యయందురా.

200 ఆద్యే బ్రహ్మణోపి మిథ్యాత్వ ప్రసంగః "అదృష్టో ద్రష్టా" ఇత్యాదిభిః శ్రుతిభిః తస్య జ్ఞాతృత్వ ప్రతిపాదనాత్.

మొదటిపక్షమున అదృష్టో ద్రష్టా అను ఈమొదలగు శ్రుతులు బ్రహ్మ జ్ఞాతయని చెప్పుచున్నవి గనుక బ్రహ్మకూడా మిధ్య గావలయును.

201 న ద్వితీయః ప్రమాణ ప్రతిపన్నస్య జ్ఞాతృత్వస్య మిథ్యాత్వా యోగాత్.

రెండవదిన్ని యుక్తముగాదు ప్రమాణమునుబట్టి సిద్ధించిన జ్ఞాతృత్వము మిధ్యయని చెప్పుట సందర్భించదు.

202 అన్యథా బ్రహ్మణోపి మిథ్యాత్వ ప్రసంగః

అటుల గానియెడల బ్రహ్మకూడా మిధ్య కావలయును.

203 న చ బ్రహ్మణోపి మిథ్యాత్వే ప్రపంచ భ్రమాధిష్ఠానత్వా నుపపత్తిః.

బ్రహ్మకూడా మిథ్యయగు నెడల ప్రపంచభ్రమకు అధిష్ఠానము లేక పోవలయును అని చెప్పరాదు.

204 తవ మతే మిథ్యాభూత రజ్వాదేః సర్పాది భ్రమాధి ష్ఠానత్వవ దుపపత్తేః.

నీమతమందు - మిథ్యయగు త్రాడు మొదలగునవి సర్పాది భ్రమకు అధిష్ఠాన మగునటుల మిథ్యా బ్రహ్మయు అధిష్ఠానము కావచ్చును

205 న చ బ్రహ్మణో మిథ్యాత్వే నిరధిష్ఠాన భ్రమాపత్తిః

బ్రహ్మ మిథ్యయగునెడల అధిష్ఠానములేకయే భ్రమ గలుగ వలసి వచ్చును అని చెప్పగూడదు.

206 నిర్విశేషస్యాంగీకారాపేక్షయా నిరధిష్ఠాన భ్రమాంగీ కారస్యైవ యుక్తత్వాత్.

నిర్విశేషవస్తువు నంగీకరించుటకంటె నిరధిష్ఠాన భ్రమ నంగీక రించుటయే యుక్తముగా దోచుచున్నది.

207 అపిచ - సర్వేషాం ప్రమాణానాం సవిశేష విషయ కత్వేన నిర్విశేష విషయక ప్రమాణాభావేన నిర్విశేషస, గగన కుసుమాయ మానత్వాత్

ఇంతియేగాక అన్ని ప్రమాణములున్ను సవిశేష వస్తువును బోధించు చుండుటవలన నిర్విశేషవస్తువును బోధించు ప్రమాణము లేకపోవు టచే నిర్విశేషవస్తువు గగనకుసుమమువంటిది యగును. అనగా నిర్విశేషమే లేదని యర్థము.

208 అపి చ కిం జ్ఞాతృత్వ జ్ఞేయత్వాదీనాం కల్పకం బ్రహ్మైవ ఉతాన్యత్.

ఇదియునుగాక జ్ఞాతృత్వము మొదలగు వానిని కల్పించునది బ్రహ్మమా - లేక మరియొక పదార్థమా.

209 ఆద్యే యావద్బ్రహ్మసత్వం భ్రమ నివృత్త్య సంభవేన సర్వధాప్య మోక్షప్రసంగః

మొదటి పక్షమందు బ్రహ్మయున్నంతవరకు భ్రమ నివర్తించ కూడదు గనుక యెల్లపుడు మోక్షమే లేకపోవలసి వచ్చును.

210 ద్వితీయే బ్రహ్మతిరిక్త కల్పకస్య సత్యత్వే అద్వైత భంగః

రెండవ పక్షమందు బ్రహ్మకన్న వేరగు కల్పకము సత్యమగు నెడల అద్వైతమునకు విపత్తువచ్చును.

211 అసత్యత్వేతస్యాపి కల్పకాంతరా పేక్షయా అనవస్థా.

అసత్యమగునెడల దానికికూడా కల్పకాంతరము కావలసి వచ్చును. గనుక అనవస్థాదోషము వచ్చును.

212 న చానాద్యవిద్యా తత్కల్పికేతి వాచ్యం

అనాది అజ్ఞానము కల్పకమై యున్నదని చెప్పకూడదు.

213 సా కిం భావరూపా - ఉతాభావరూపా.

అది భావపదార్థమా - లేక అభావపదార్థమా.

214 ఆద్యే అనాది భావస్య నాశాయోగేన అనిర్మోక్ష ప్రసంగః.

మొదటిపక్షమున అనాదియగు భావమునకు నాశము లేదుగనుక మోక్షమే సంభవించదు.

215 ద్వితీయే జ్ఞానప్రాగభావ రూపత్వే జ్ఞానాంతరావిరోధి త్వంస్యాత్.

రెండవ పక్షమందు జ్ఞాన ప్రాగభావ మగునెడల జ్ఞానాంతరముకు అవిరోధియే కావలయును.

216 జ్ఞానాత్యంతాభావరూపత్వే అనిర్మోక్షత్వ ప్రసంగాత్ ఇత్యలం దిష్టహత ముద్గరప్రహారేణ

జ్ఞానాత్యంతా భావరూప మగునెడల మోక్షమే లేకపోవలసివచ్చును గనుక దైవోపహతునిమీద దుడ్డుకఱ్ఱతో కొట్టుట యెందుకుగనుక చాలించుట మైనది.

217 అయ మీశ్వరో విభుః - ఆకాశవ త్సర్వగతో - నిత్య-శ్చేత నశ్చ "నిత్యో నిత్యానాం చేతన శ్చేతనానా" మితి శ్రుతేః

ఈ యీశ్వరుడు విభువు - ఆకాశమువలె అంతటను వ్యాపించి యుండును. నిత్యుడు చేతనుడు అయియున్నాడు.

"నిత్యో నిత్యానాం చేతన శ్చేతనానాం" అని శ్రుతిపట్టి ఇట్టివాడు

218 చేతనత్వం చ జ్ఞాతృత్వం ఎతేన ప్రధానమేవ జగత్కారణ మితి నిరస్తం తస్యా చేతనత్వేన యీక్షణాద్య సంభవాత్.

చేతనత్వమనగా జ్ఞానము గలిగియుండుట. ఇట్లనుటచేత ప్రకృతియే జగత్కారణమను పక్షము నిరస్తమైనది. అచేనమగుట దానికి ఈక్షణాదులు సంభవింపనేరవు.

219 'తదైక్షత బహుస్యాం ప్రజాయేయే' తీక్షణ సంబంధిన ఏవ సదేవ సోమ్యేతి కారణవాక్య విషయత్వాత్.

"తదైక్షత బహుస్యామ్" అను యీక్షణసంబంధము గలవాడే సదేవ సోమ్య" అను కారణవాక్యముచేత చెప్పబడుచున్నాడు.

220 న చ వృష్టిప్రతీక్షా శ్శాలయ ఇత్యాదావివ గౌణేక్షణ సంభవః

ఈ సస్యములు వర్షమును నిరీక్షించుచున్నవి అనునట్లు అముఖ్యేక్షణమే ఇచ్చట చెప్పబడుచున్నదని అనగూడదు.

221 "తత్సత్యం స ఆత్మేతి" ఆత్మశబ్దేన కారణస్యాభిధానాత్

తత్సత్యం - స ఆత్మా అని ఆత్మశబ్దముచేత కారణమును చెప్పుచుండుటవల్ల ప్రధానము గానేరదు అముఖ్యేక్షణము గానేరదు.

222 ప్రధానస్య జగత్కారణత్వే "కారణంతుధ్యేయ" ఇత్యాదినా తస్య ధ్యేయత్వానుపపత్తే శ్చేతి న కించి దేతత్

ప్రధానము జగత్కారణ మగునెడల కారణమును ధ్యానించవలసిన దని చెప్పునది అయుక్తమగు గనుక ఇదియొక గణనీయముగాదు.

223 నను యతోవేత్యాది వాక్యసంప్రతిపన్న జగత్కారణ మీశ్వర ఇత్యుక్తం. సచేశ్వర శ్శివోవా చతుర్ముఖోవా ఇంద్రోవా ఇతి సంశయో జాయతే

ఓయీ! యతోవా అను మొదలగు వాక్యములచేత తెలియబడున్న ప్రపంచకారణమగువస్తు వీశ్వరుడని ఏతావతా చెప్పినట్లయినది. ఆ ఈశ్వరుడు శివుడాలేక చతుర్ముఖుడా లేక ఇంద్రుడా అను సంశయము గలుగుచున్నది.

224 కుతస్సంశయః తత్తత్కారణతా బోధక శ్రుతిదర్శనాత్

సందేహము ఎందువల్లననగా శివాదులు జగత్కారణు లగుచున్నారని తెలియజేయు వేదవాక్యములు కనబడుచున్నవి గనుక సంశయము గలుగుటకు అవకాశమయినది.

225 శ్రూయతే చ శివస్య జగత్కారణత్వం - యథా తమస్తన్నదివా న రాత్రిర్న సన్నచాసచ్ఛివ కేవలః ఇతి.

ఏప్రళయకాలమందు తమస్సు వుండినదో అప్పుడు పగలున్ను రాత్రియున్నులేదు. సత్తు అసత్తున్ను లేదు. కేవలం శివుడే అప్పుడున్నాడు. అని చెప్పుచున్నది.

226 చతుర్ముఖస్యాపి జగత్కారణత్వం శ్రూయతే-హిరణ్యగర్భ స్సమవర్తతాగ్రే భూతస్య జాతః పతిరేవ ఆసీత్

సృష్టి పూర్వకాలమందు భూతములకు పతియైయుండిన యొక్క చతుర్ముఖుడే యుండినాడు గాని మరియొకడు లేడు.

227 ఇంద్రస్య చ - ఇంద్రో మాయాభిః పురురూప ఈయతే ఇతి. ఏవ మన్యేషా మపి తత్రతత్ర శ్రూయతే.

ఇంద్రుడు మాయాశక్తులచేత నానారూపముగలవాడై యుండెను. అని ఈరీతిగా ఇంక నితరులకు కూడా కారణత్వము అక్కడక్కడ చెప్పబడియున్నది అని శంక.

228 అత్రాస్మదాచార్యాః ప్రాహుః

ఈ శంకయందు మన ఆచార్యులు బాగుగా సమాధానమును అనుగ్రహించిరి. ఎటులనగా-

229 "సదేవ సోమ్యేదమగ్ర ఆసీత్" "ఆత్మా వా ఇద మేక ఏవాగ్ర ఆసీత్" "బ్రహ్మవా ఇదమేవాగ్ర ఆసీత్" ఇత్యాదీనాం కారణ వాక్యానాం సర్వశాఖా ప్రత్యయన్యాయేన ఏకార్థపరత్వే నిర్ధారితె ఛాగపశున్యాయేనసామాన్యవాచినో విశేషపర్యవసానస్య వక్తవ్యతయా బృహద్వాచక బ్రహ్మశబ్దాభిహితే అర్థే పర్యవసానాత్ తస్యాత్మానాత్మ సాధారణస్య ఆత్మశబ్దాభిహితే అదేఃపర్యవసానం కర్తవ్యం ఆత్మశబ్దస్య జీవపరమాత్మ సాధారణస్య

కుత్రపర్యవసాన మిత్యాకాంక్షాయాం ఏకోహవై నారాయణ ఆసీత్ - న బ్రహ్మా నేశానః నేమే ద్యావాపృథివీ న నక్షత్రాణి నాపోనాగ్నిః న సోమో న సూర్యః న ఏకాకీ న రమేత ఇతి నారాయణ శబ్దాభిహితె పర్యవసానం.

"సదేవసోమ్యేదమసి"అని, ఆత్మావా అని, బ్రహ్మావా ఇదమగ్ర అని యీ మొదలగు కారణ వాక్యములకు సర్వశాఖా ప్రత్యయన్యాయము చేత నొక్క అర్థమందే పర్యవసానం జెప్పవలసియున్నది గనుక ఛాగపశున్యాయముచే సామాన్యవాచి యైన పదముకు విశేషమందు పర్యవసానం చేయవలయును గనుక బృహత్-అబృహత్తగు వస్తువును చెప్పు సత్పదమునకు బ్రహ్మసూత్రవాచక బ్రహ్మశబ్దము చేత చెప్పబడు అర్థమందు పర్యవసానము చేయవలయును. ఆబ్రహ్మశబ్దము ఆత్మానాత్మ సాధారణ మగును గనుక ఆత్మశబ్దార్థమందు పర్యాసానము చేయవలెను. ఆత్మశబ్దము జీవపరమాత్మ సాధారణ మగుటచేత ఎక్కడ పర్యవసాన మంటే ఏకోహవై నారాయణ ఆసీత్ - బ్రహ్మలేడు. శివుడు లేడు. ఈభూమి అంతరిక్షము మొదలగుదవి లేవు. అని చెప్పు నారాయణ పదార్థమగు నారాయణుని పర్యవసానము అయియున్నది.

230 తస్య విశేషశబ్ద మూర్ధన్యత్వాత్ నాన్యత్ర పర్యవసానం.

విశేష శబ్దమగు నారాయణ పదము, ఇంతకన్న విశేషపదము లేక పోవుటచేత అన్యత్ర పర్యవసించదు.

231 అతో నారాయణ స్యైవ జగజ్జన్మాది కారణత్వం.

ఇందువలన నారాయణుడే జగజ్జన్మాది కారణము.

232 న చ శివ ఏవ కేవల ఇత్యాది వాక్యోక్త శివాది శబ్దాభి హితే అర్థే పర్యవసానమితి వాచ్యం.

శివఏవ కేవలః అను వాక్యమందున్న శివాది శబ్దములచేత చెప్పబడు అర్థమందు పర్యవసాన మెందుకు రాకూడదని శంకగూడదు.

233 శివాదీనాం కర్మవశ్యత్వ శ్రుత్యా తేషు జగజ్జన్మాది కారణత్వస్య బాధితత్వాత్.

శివాదులు కర్మపరవశులని చెప్పే శ్రుతులచేత శివాదులు జగజ్జన్మాది కారణము కానేరరు.

233A తథా హి-యతో జజ్ఞే ఉగ్రస్త్వైషన్నృష్ణః విరూపాక్షాయ దత్తాం జలయె బ్రహ్మణఃపుత్రాయ-సో రోదీ ద్యదరోదీ త్తదుద్రస్య రుద్రత్వం - అనపహతపాప్మాహమస్మి నామ మె దేహి - ఇత్యాదినా రుద్రస్య జనిమత్త్వం రోదన కర్తృత్వం బ్రహ్మపుత్రత్వం కర్మవశ్యత్వం చ శ్రూయతె.

అది ప్రమాణ సిద్ధమైనది గదా. ఉగ్రస్వభావుడు రుద్రుడు యెవని వలన పుట్టెనో విరూపాక్షుడున్ను అంజలి చేసినవాడున్ను బ్రహ్మ పుత్రుడున్ను అగు రుద్రునికొరకు అతడు రోదనము చేసెను. యెందువలన రోదనము చేసెనో అందువలన అతనికి రుద్రుడను నామము వచ్చినది. నేను పాపము గలిగియుంటిని. నాకు నామమును మంచిది ఇమ్ము ః అని అర్థమునుజెప్పు శ్రుతులచేత రుద్రునకు పుట్టుకయున్ను రోదనము జేయుటయున్ను బ్రహ్మపుత్రత్వమున్ను కర్మపరవశత్వమని చెప్పబడుచున్నది.

234 అనపహత పాప్మత్వం కర్మవశ్యత్వం.

అనపహత పాప్మత్వము అనగా కర్మపరవశత్వము.

235 ఎవం యన్నాభిపద్మా దభవ న్మహాత్మా ప్రజాపతి ర్విశ్వసృడ్వి శ్వరూపః ఇత్యాదినా చతుర్ముఖస్యాపి జనిమత్వం శ్రూయతే.

ఈప్రకారముగానే యేనారాయణుని నాభికమలమునుండి సృష్టికర్త యగు విశ్వరూపుడగు బ్రహ్మ మహాత్ముడై పుట్టినాడో అను వేదము చేత చతుర్ముఖునకుకూడా పుట్టుక చెప్పబడుచున్నది.

236 ఎవ మన్యేషా మింద్రాదీనామపి తత్రతత్ర స్పష్టం.

ఈరీతిగా ఇంద్రాదులకుకూడా ఆయా యీ వేదస్థములయందు స్పష్టమై యున్నది.

237 కించ కౄరమివ వా ఎతత్కరోతి రుద్రస్య కీర్తయతీతి రుద్రనామ కీర్తనస్య కౄరపలకత్వం శ్రూయతె.

ఇంతియేగాక రుద్రనామ కీర్తనము జేయువాడు జేయునది కౄరమగునని చెప్పు వేదముచేత రుద్రనామకీర్తనము క్రూరఫలము నిచ్చునని చెప్పబడుచున్నది.

238 న బ్రహ్మ నేశాన ఇతి సృష్టికాలే అసద్భావశ్చ శ్రూయతే

బ్రహ్మలేడు శివుడులేడు అని సృష్ట్యారంభ కాలమందు వారు లేరని చెప్పుచున్నది.

239 నారాయణాద్బ్రహ్మ జాయతె నారాయణాద్రుద్రో జాయతె ఇతి నారాయణాదేవ బ్రహ్మద్యుత్పత్తి శ్రూయతె.

నారాయణునివల్ల బ్రహ్మపుట్టుచున్నాడు. నారాయణునివల్ల రుద్రుడు పుట్టుచున్నాడు. అను వేదమున బ్రహ్మరుద్రాదుల పుట్టుక నారాయణువల్లనే అని చెప్పబడుచున్నది.

240 అతో భగవన్నారాయణ ఎవ జగత్కారణం పరబ్రహ్మ

ఇందువల్ల నారాయణుడే ప్రపంచ కారణమగు పరబ్రహ్మము.

241 అతఏవోక్తం. శ్లో॥ నిస్సాధారణ్యనారాయణ పదవిషయేనిశ్చయం యాంత్యబాదే సద్బ్రహ్మద్యా స్సమాన ప్రకరణ పఠితా శ్శంకితాన్యార్థ శబ్దాః ఇతి।

దీనిని బట్టియే పూర్వులచేత చెప్పబడ్డది సామాన్యార్థకములగు సత్ బ్రహ్మ ఇత్యాది శబ్దములు నిర్వాహకమైన పరమవిశేషమును చెప్పే నారాయణ శబ్దార్థమందే పర్యవసించు చున్నవనిగదా.

242 నసన్న చాసచ్ఛివ ఏవ కేవల ఇత్యాద్యైః కాగతి రితిచేత్ శివశబ్దస్య కల్యాణైకతాన నారాయణపరత్వ సంభవాత్

ఇత్యాది వాక్యములకు గతి యేమంటివేని శివశబ్దము మంగళాస్పదుని నారాయణుని చెప్పుచున్నదిగనుక ఆక్షేపణ రాదు.

243 స్వశ్రేయసం శివం భద్రం – శివం కర్మాస్తు – శివాస్తే సంతు పథానః – ఇత్యాదిషు శివశబ్దస్య మంగళ ప్రయోగ ప్రాచుర్యాత్

స్వశ్రేయస మిత్యాదిచోట్ల శివశబ్దము మంగళరూపార్థమందు తరుచుగా ప్రయోగించబడుచున్నది గనుక ఇది సామాన్య పదమై యున్నది.

244 న చ బ్రహ్మవిష్ణురుద్రేంద్రాస్తే సంప్రసూయంతే ఇతి విష్ణో రప్యుత్పత్తి శ్రూయతే ఇతి వాచ్యం

ఓయీ! బ్రహ్మ విష్ణువు రుద్రుడు ఇంద్రుడు వీరందరు పుట్టుచున్నారని వేదము జెప్పుచున్నదే యని శంక రావడదు.

245 ఇచ్ఛాగృహీతాభిమతోరుదేహః - ఇత్యాద్యుక్త బృంహ ణాను గుణ్యేన తదుత్పత్తే రైచ్ఛికత్వేన కర్మకృతో త్పత్త్యభావాత్

తన ఇచ్ఛామాత్రముచే తనకు తగిన గొప్పశరీరమును గ్రహించి యున్నాడని చెప్పువేదార్థమును తెలియజేయు విష్ణుపురాణ వాక్యము ననుసరించి తదుత్పత్తి కర్మవశముచేగాదు. కింతు సంకల్పవశము చేతనై యున్నది. అని తేలుచున్నది.

246 అజాయమానో బహుధా విజాయతె ఇతి శ్రూయతె

పుట్టుక లేకుండాయుండి నానావిధముగా నవతరించుచున్నాడని చెప్పియున్నది.

247 యత్తు నవీనై రుచ్యతె - జననకర్మవశ్యత్వ విలయా స్పదో రుద్రః కశ్చన వర్తతె న తస్య వయం జగ త్కారణత్వం బ్రూమః కింతు తదతిరిక్తస్య ఉత్తీర్ణ శివ స్యేతి - తత్తుచ్ఛం.

నవీనులు అనగా దరిమిలావాడు కొందరు పుట్టుక కర్మపరవశత ప్రళయము ఇవిగలిగిన రుద్రుడొకడున్నాడు గాని మేము అట్టి రుద్రునకు జగత్కారణత్వము జెప్పము. మరియేమంటే జన్మా దులు లేని మరియొక రుద్రునకే అట్టి కారణత్వము చెప్పుదుమని అనుచున్నారు. అది యెంతమాత్రమున్ను యుక్తముగాదు యేమన-

248 ఏతాదృశ కుదృష్టి చింతితోపాయస్య ఇంద్రాదిష్వపి సంభవాత్ కిమపరాద్ధ ముత్తీర్ణై స్తైరితి.

ఇట్టి కుత్సిత దృష్టితో ఆలోచించిన ఉపాయము ఇంద్రాదులకు కూడా వర్తించును. జననాదులులేని మరియొక ఇంద్రాదులున్నారని యెందుకనగూడదు. వారేమి అపరాధము జేసినారు. శివాదులేమి ఉపకారము జేసిరి.

249 ఇత్థం చ సకారణం – కరణాధిపాధిపః–నచాస్య కశ్చిజ్జనితానచాధిపః పతిం విశ్వస్యాత్మేశ్వరం రుద్రం సమాశ్రితా దేవాఃరుద్రో బ్రహ్మాణ మాశ్రితో రాజన్నాహం కంచి దుపాశ్రితః. ఇత్యాది శ్రుతి స్మృతి సంప్రతి పన్నా ఽనన్యాధిపతిత్వాది విశిష్టః భగవాన్ నారాయణ ఏవజగత్కారణత్వాద్యాశ్రయః. మోక్షలక్షణ పరమపురుషార్ధ ప్రదశ్చేతి సంక్షేపః.

కాగా నారాయణుడే కారణము. జీవుల కధిపతి. ఈయనను పుట్టించువారున్ను ఈయన కధిపతిన్నిలేడు విశ్వమునకు పతియై యున్నాడు. తనకు తానే నియామకుడు. అని శ్రుతులున్ను, ఓరాజా దేవతలందరు రుద్రుని ఆశ్రయించిరి. రుద్రుడు బ్రహ్మనాశ్రయించెను. బ్రహ్మ నన్నాశ్రయించినాడు. నేను యెవరినిన్ని ఆశ్రయించలేదని స్మృతులున్ను చెప్పుచున్నవి. సర్వాధిపతియగు భగవన్నారాయణుడే జగత్కారణుడున్ను మోక్షము నిచ్చువాడున్ను అయియున్నాడు. గనుక ఇంతటితో నీవిషయమున సంక్షేపించెదము.

250 నను కర్మణో మోక్షజనకత్వం ప్రతీయతె. కర్మణైవహి సంసిద్ధి మాస్థితా జనకాదయః-అక్షయ్యగ్ంహవై చాతు ర్మాస్యయాజిన స్సుకృతం భవతీత్యాదిషు - తత్కంథం బ్రహ్మోపాసనాదె ర్ముక్తిహేతుత్వ ప్రతిపాదనం ఇతి.

ఓయీ! కర్మయే ముక్తినిచ్చునని చెప్పుచున్నది. జనకాదులు కర్మచేతనే ముక్తినొందిరని గీతావచనము. చాతుర్మాస్య యాగము జేయువాని కక్షయ ఫలము గలుగునని వేదము మొదలగునాటియం దున్నది. గనుక బ్రహ్మోపాసనము ముక్తిహేతువని చెప్పుట యెట్లని అంటివేని -

251 అత్రోచ్యతె, కర్మణా ముపాసన నిష్పాదనార్థయా జ్ఞాన ద్వారా మోక్షప్రయోజనమాత్రం -న తు సాక్షాత్కార ణత్వం.

ఇచ్చట సమాధానము. కర్మలకు ఉపాసనజ్ఞానమును గలుగ జేయుచూ తద్ద్వారా మోక్షప్రయోజనము గాని సాక్షాత్తుగా గాదు. అవి సిద్ధమై యున్నది.

252 తమేవ విదిత్వాతిమృత్యు మేతి. తమేవం విద్వా నమృత ఇహభవతి. నాన్యఃపన్థాఅయనాయ విద్యతె_ జ్ఞానాదేవ తు కైవల్యం - ఇత్యాదిభిః జ్ఞానస్యైవ సాక్షా న్మోక్ష హేతుత్వ శ్రవణాత్.

పరమాత్మను తెలిసికొనియే మృత్యువు (సంసారము) నతిక్రమించును. అతనిని ఈ రీతిగా తెలిసికొని ఇచ్చటనే అమృతుడగును. ఇంతకన్న వేరుత్రోవలేదు. అతనిని పొందుటకు జ్ఞానమువల్లనే అను ఈ వేదవాక్యములు జ్ఞానమే సాక్షాన్మోక్ష కారణమని చెప్పుచున్నవి

253 కర్మణో జ్ఞానోపయోగిత్వం చ"బ్రాహ్మణా వివిదిషంతి యజ్ఞేన దానెన తపసాఽనాశకేన""సర్వం కర్మాఖిలం పార్థజ్ఞానెపరిసమాప్యతే"ఇత్యాదిషు స్పష్టముపలభ్యతె యజ్ఞదానములచేతను, అనాశకమగు తపస్సుచేతను బ్రహ్మనిష్ఠగలవార్లు ఆ పరమాత్మను తెలిసికొన నిచ్ఛగించుచున్నారు. అని ఓ అర్జునుడా! సమస్త కర్మయున్ను జ్ఞానమందు సమాప్త మగుచున్నది. అను యీ మొదలగు స్థలములందు కర్మ, జ్ఞానమునకుపయుక్త మైనదని స్పష్టముగా తెలియుచున్నది.

254 నను "ఉభాభ్యా మేవ పక్షాభ్యాం యథాఖెపక్షిణాం గతిః' తథైవ జ్ఞాన కర్మభ్యాం ప్రాప్యతె శాశ్వతీగతిః" జ్ఞానంప్రధానంనతుకర్మహీనంకర్మప్రదానంనతుబుద్ధిహీనం తస్మాద్ద్వయోరెవభ వేత్ప్రసిద్ధిర్న హ్యేకపక్షో విహగఃప్రయాతి" ఇత్యాదిభిః జ్ఞానకర్మణోః సముచ్చితయోః మోక్షోపయోగిత్వ ప్రతిపాదనాత్కథం జ్ఞానస్యైవమోక్ష హేతుత్వం ప్రతిపాద్యతే ఇతిచేన్న.

ఓయీ ! ఆకాశమందు రెండు రెక్కల చేతనె పక్షులు సంచరించు నట్లు జ్ఞాన కర్మలు రెంటిచేతనే మోక్షమును జ్ఞాని బడయును. కర్మలేని జ్ఞానమున్ను, జ్ఞానములేని కర్మయున్ను చాలదు. గనుక రెండున్నుకూడియే కార్యసాధకములు. ఒంటిరెక్కతో పక్షి ఆకాశమున నెగురజాలదు. ఇత్యాది ప్రమాణములు జ్ఞానకర్మల రెంటి యొక్క కూడికయే మోక్షోపయోగి యని చెప్పుచున్నవి గదా - జ్ఞానమే మోక్షసాధనమని చెప్పుటెట్లు అని యాక్షేపణచేయరాదు.

255 ఉదాహృతశ్రుత్యనుగుణ్యేన కర్మణాం జ్ఞానద్వారా ప్రయోజకత్వవర్ణనస్యైవ యుక్తత్వాత్.

వెనుకనుదహరింపబడిన శ్రుతుల ననుసరించి జ్ఞానద్వారా కర్మలు ప్రయోజకములనుటయే ఉచితము.

256 శ్రుతి స్మృత్యోర్హి శ్రుతి ర్బలీయసీ.

శ్రుతిస్మృతులలో శ్రుతియే బలముగలదిగదా.

257 నన్వస్తు జ్ఞానమేవ హేతుః తచ్చ బ్రహ్మాత్మైకత్వవిజ్ఞానాన్నాతిరిచ్యతే.

అయ్యా! జ్ఞానమే కారణమగుగాక అది బ్రహ్మాత్మా భేదజ్ఞానముకన్న వేరుగాదు.

258 "అథ యోఽన్యాం దేవతా ముపాస్తే అన్యో సా వన్యో హ మస్మి న స వేద అకృత్స్నో హ్యేష ఆత్మేత్యే వో పాసీ" తేద్యాది శ్రుతిబలా దితిచేన్న.

ఎవడు ఈ దైవము నాకన్న వేరైనది. నేను దైవము కన్న వేరై యున్నానని దేవతోపాసన జేయునో వాడు యెరుగనివాడేవాడు. పూర్ణోపాసకుడు గాడు. కనుక నేను ఆ ఆత్మయే అని ఉపాసించవలయునని చెప్పు శ్రుతిబలముచేత నైక్యజ్ఞానమయ్యే యున్నది అని అనగూడదు.

259 బ్రహ్మాత్మనో. రేకత్వే మానాభావాత్ ఉదాహృతశ్రుతే శ్శరీరాత్మభావ నిబంధనైకత్వానుసంధాన పరత్వాత్

జీవబ్రహ్మలకు ఏకత్వమందు ప్రమాణములేదు. కనుక ఉదహరింపబడ్డ శ్రుతి శరీరాత్మభావముచేత ప్రాప్తమగు ఏకత్వమును అనుసంధించవలయును అని చెప్పును.

260 స చ తత్త్వమసి శ్వేతకేతో ఐతదాత్మ్య మిదం సర్వం నాన్యోతోస్తి ద్రష్టా నాన్యోతోస్తి విజ్ఞాతా ఇత్యాది శ్రుతయ ఎవబ్రహ్మాత్మైకత్వే ప్రమాణ మితి వక్తుం శక్యం.

ఓ శ్వేతకేతువా! నీవు అబ్రహ్మమైతివి. ఇది యంతయు పరమాత్మ స్వరూపము. ఇతనికన్న ద్రష్టయు జ్ఞాతము లేదను చెప్పు యీ మొదలగు శ్రుతులే జీవ బ్రహ్మభేదమందు ప్రమాణములని చెప్పుటకు శక్యము గాదు.

261 తత్త్వమసిత్యత్ర సామానాధికరణ్యస్య శరీరశరీరిభావ నిబంధనస్యైక్యపరత్వాత్.

తత్త్వమసీ అను స్థలమందు సామానాధికరణ్యము శరీరాత్మభావమును బట్టి వచ్చిన ఏకత్వమును బోధించును.

262 అన్యథా కించిద్జ్ఞత్వ సర్వజ్ఞత్వయో ర్మిథో విరోధాత్.

అటుల గానియెడల కించిద్జ్ఞత్వము సర్వజ్ఞత్వము అను ధర్మములు విరుద్ధములు కనుక యొక్కచోట చెప్పశక్యముగాదు.

263 అతఏవ ఐతదాత్మ్య మిదమితి కృత్స్నస్య బ్రహ్మాత్మకత్వ మభిధాయ స్వరూపైక్యశ్రవణభ్రమనిరాసాయ స ఆత్మేత్యాత్మత్వం బ్రహ్మణి ప్రతిపాద్య। తవాపి సఏవే త్యుపసంహృతం.

గనుకనే ఇదంతయు పరమాత్మాత్మకమని అంతకు బ్రహ్మాత్మకత్వమును చెప్పి స్వరూపాభేదము చెప్పబడినదను భ్రమను పోగొట్టుటకు "స ఆత్మా" బ్రహ్మ ఆత్మఅని చెప్పి నీకుగూడా ఆత్మ బ్రహ్మమే అని నిగమించినది గనుక అభేదమును జెప్పలేదు.

264 నను బ్రహ్మాత్మనో ర్భేదే కిం మాన మితిచేత్. అత్ర బ్రూమః.

ఓయీః జీవబ్రహ్మలకు భేదమందు యేమి ప్రమాణమున్నదని అంటివేని ఈ శంకయందు సమాధానము చెప్పుచున్నాము.

265 నాహ మీశ్వర ఇతి ప్రత్యక్షం బ్రహ్మభేదం ఆత్మ న్యవగాహతే.

నేను ఈశ్వరుడను గాను అను ప్రత్యక్షము జీవునియందు బ్రహ్మ భేదమును విషయీకరించుచున్నది.

266 ఏవం- జీవో బ్రహ్మప్రతియోగిక బేదవాన్- కించిద్‌జ్ఞత్వాత్ - పరిచ్ఛిన్నత్వాత్-దుఃఖత్వాచ్చ.

ఇటులనే జీవుడు, బ్రహ్మకంటె భిన్నుడై యున్నాడు. కించి జ్ఞుడు గనుకనున్ను దుఃఖవంతుడుగనుకనున్ను పరిచ్ఛిన్నుడుగనుకనున్ను

267 బ్రహ్మ జీవ ప్రతియోగిక బేదవత్ - సర్వజ్ఞత్వాత్ ఆనందత్వాత్ అపరిచిన్నత్వాచ్చ

బ్రహ్మము జీవభిన్నమైయున్నది సర్వజ్ఞమగుటవలన ఆనందమగుటవల్లనున్ను, అపరిచ్ఛిన్నమగుటవల్లనున్ను

268 ఇత్యాద్యనుమానస్యైవ బేదసాధకత్వాత్.

ఈ మొదలగు అనుమానమే భేదసాధకమైయున్నది.

269 అత్ర జీవగతాని లింగాని ప్రత్యక్షసిద్ధాని.

ఇచ్చట జీవగతమైన హేతువులు ప్రత్యక్షమువల్ల సిద్ధమైయున్నవి.

270 అహం సర్వం నజానామి "అహ మిహైవాస్మి సదనే" ఇత్యాది ప్రతీతేః.

నేను అన్నిటిని యెరుగను నేను ఈ యింటిలోనేయున్నాను. అను యీ మొదలగు లోకసిద్ధమగు ప్రతీతి యున్నది గదా

271 బ్రహ్మ లింగాని "య స్సర్వజ్ఞః సర్వవిత్-ఆనందో బ్రహ్మ - సత్యం జ్ఞాన మనంతం బ్రహ్మ" ఇత్యాది శ్రుతిసిద్ధాని.

జీవునియందు బ్రహ్మాభేదమును సాధించు హేతువులు పై శ్రుతుల వలన ప్రసిద్ధములయియున్నవి

272 నాత స్స్వరూపాసిద్ధిః.

గనుక స్వరూపాసిద్ధిదోషము రానేరదు.

273 ఆగమశ్చ - "పృథగాత్మానం ప్రేరితారంచ మత్వా జుష్టస్తతస్తేనామృతత్వ మేతి" "సమానే వృక్షే పురుషో నిమగ్నః అనీశయా శోచతి ముహ్యమానః" "జుష్టం యదా పశ్య త్యన్య మీశం అస్య మహిమాన మితివీత శోకః!"-జ్ఞాజ్ఞౌద్వా వజా వీశానీశౌ-నిత్యో నిత్యానాం చేతన శ్చేతనానా మేకో బహూనాం యో విదధాతి కామాన్— ద్వా సువర్ణా సయుజా సఖాయా సమానం వృక్షం పరిష స్వజాతె తయో రన్యః పిప్పలం స్వాద్వ త్త్యనశ్న న్నన్యో భిచాకశీతి - ఇత్యాదికః తత్ప్రమాణతయా ద్రష్టవ్యః.

ఈ ఉదహరింపబడు శ్రుతిరూపమగు ఆగమము జీవపరమాత్మల కుండు భేదమందు ప్రమాణముగా జూడనగును.

274 కించ జీవబ్రహ్మణో రభేదె బంధమోక్షవ్యవస్థానుపపత్తిః ఏకస్యైకదా తయో ర్విరుద్ధత్వా దిత్యత్ర ఎరై రుక్తం, వ్యావహారికబేద ముపాదాయ సర్వమిదం సంగచ్ఛత ఇతి తత్ తుచ్ఛం.

ఇంతియేగాక జీవ బ్రహ్మలకు అభేదమున్నదైతే ఒక్క పదార్థము నకు ఒక్కమారుగా విరుద్ధములగుటవల్ల బంధమోక్షవ్యవస్థ కుదు రదు అను ఆక్షేపణయందు వ్యావహారికభేదమును తీసుకొని యిది యంతయు సంఘర్షింపునని కొందరు చెప్పిరిగాని అది సరికాదు.

275 బేదస్య వ్యావహారికత్వే మానాభావాత్ అన్యథా బ్రహ్మణోపి వ్యావహారికత్వాపత్తేః.

భేదము వ్యావహారికమనుటకు ప్రమాణము కనబడదు అటులగాని యెడల బ్రహ్మముగూడా వ్యావహారికము కావలసి వచ్చును.

276 అస్తు వ్యావహారికత్వం దుర్జన స్తుష్యత్వితిన్యాయాత్ తదాపి న తన్మిధ్యాత్వవ్యాప్యం మానాభావాత్,

తుష్యతు దుర్జనః అనగా దుర్జనుడు సంతోషించనీ అను న్యాయము వలన వ్యావహారికమగుగాక అయిననూ అదిమిధ్యాత్వమును సాధిం చనేరదు ప్రమాణములేదు గనుక.

277 ఏతేన యీశ్వరప్రతిబింబో జీవ ఇతి ప్రత్యుక్తం అరూపస్య ప్రతిబింబాసంభవాత్.

ఇటులనుటచేత యీశ్వరుని ప్రతిబింబమే జీవుడనుమతము నిరసింపబడినది. రూపము లేనిదానికి ప్రతిబింబమే సంభవించదు.

278 నచ నిరూపస్య గగనస్య ప్రతిభింబో జలాదౌ దృశ్యత ఇతి వాచ్యం తత్రాపి రూపసత్తాభ్రమ విషయస్య ఘనమండలస్య వా ప్రతిబింబాంగీకారసంభవాత్.

రూపరహితమగు అకాశముయొక్క ప్రతిబింబము జలాదులయందు కనబడుచున్నదని శంక చేయగూడదు. అక్కడనుంచి యిది రూపవంతము అను భ్రమ గోచరమగు పదార్థముయొక్క గాని మేఘమండలముయొక్క గాని ప్రతిబింబమని అంగీకరింతుము.

279 మోక్షదశాయాం జీవబ్రహ్మణో రైక్యం భవతి "బ్రహ్మవేద బ్రహ్మైవ భవతీ" త్యాది శ్రుతే రితి చేన్న తాదృశ శ్రుతే స్సామ్య పరత్వాత్

మోక్షావస్థయందు జీవబ్రహ్మలకు అభేదము సంభవించును బ్రహ్మను తెలిసినవాడు బ్రహ్మ అగుచున్నాడు. అను శాస్త్రమున్నది. అను పక్షము బాగుండలేదు. ఆశ్రుతి సామ్యమును చెప్పుచున్నది.

280 ఏవకారస్య ఇవార్థకత్వాంగీకారాత్, విష్ణురేవ భూత్వా ఇనూన్దోషా నబిజయత్రీత్యాదౌ తధా దర్శనాత్

విష్ణువే ఆయి యీలోకములను జయించుచున్నాడు అనునటుల ఏవ కారము ఇవార్థక మయియున్నది.

281 ననుసర్వమిదం సంగచ్ఛతేయది సిద్ధపరాణాంవేదాంత వాక్యానామ్ బోదకత్వ మవసేత్స్యతి

ఓయీ సిద్ధవస్తుపరములగు వేదాంతవాక్యములకు బోధను కలుగ జేయుట సంభవించునెడల మీరుచెప్పినదంతయూ సందర్భించును,

282 న చ తత్సంభవతి శక్తిగ్రహాసంభవాత్, వృద్ధవ్యవహారాద్ధి సర్వత్ర శక్తిగ్రహః

శక్తిజ్ఞానము సంభవించదు. కనుక ఆబోధకత్వము వాటికి సంభవించదు వృద్ధ వ్యవహారమునుండి లోకమందంతట శక్తిజ్ఞానము కలుగుచున్నది.

283 వ్యవహారశ్చ కార్యాన్వితఏవ సంభవతి. నసిద్ధే సంభవతీతిచేన్న.

వ్యవహారమనునది కార్యస్వరూపమగు అర్థముతో సంబంధించిన దానియందే సంభవించుచున్నది గాని కార్యముతో సంభంధించని సిద్ధార్థమందు సంభవించనేరదు. అని ఆక్షేపణ చేయకూడదు.

284 లోకే బాలానాం అంబా తాత మాతులా నుద్దిశ్య తత్త ద్వాచక పదప్రయోగేసతి శక్తిగ్రహదర్శనాత్.

లోకమందు పిల్లలకు తల్లి తండ్రి మేనమామ మొదలగువారిని కనపరచి వారిని తెలియజేయుపదములను ప్రయోగించగా శక్తిజ్ఞానము కలుగు చున్నదని మనము చూచుచున్నాము.

285 శక్తిగ్రహేణైవ ఖలు మాతాస్తి తాతోస్తి ఇత్యాది శక్తిగ్రహో జాయతే

శక్తిగ్రహించుట చేతనే గదా తల్లియున్నది. తండ్రియున్నాడు అను వాక్యములయందు శక్తిజ్ఞానము కలుగుచున్నది.

286 పుత్రజన్మాది ప్రతిపాదక వాక్యై రపి హర్షాది దర్శనేన బోధాను మానాచ్చ

కుమారజన్మాదికమును బోధించు వాక్యములచేతకూడా సంతోషాదులు కనబడుచుండుటచేత బోధ కలుగుచున్నదని మనము అనుమాన ప్రమాణమువలన తెలిసికొనుచున్నాము.

287 తస్మాత్సిద్ధపరాణామ ప్యస్తి బోధకత్వ మితి వేదాంత వాక్యా న్యపి బ్రహ్మప్రతిపాదనే శక్నువంతీతి సర్వం నిరవద్యం

అందువలన సిద్ధపరములగు వాక్యములకు బోధకత్వము యుక్త యున్నది గనుక వేదాంతవాక్యములుకూడా బ్రహ్మను బోధింప యందు సమర్థములగుచున్నవిగనుక సర్వము నిర్దుష్టమైయున్న.

288 ఇతి వేదాంత సిద్ధాంతకౌముద్యా మీశ్వరపరిచ్ఛేదః.

ఇటుల వేదాంత సిద్ధాంత కౌముదియందు ఈశ్వరపరిచ్ఛేద ముగిసినది.

## వేదాంత సిద్ధాంత కౌముదీ

సమాప్తా.

ACAD... RCH
MEL... ARY
Acc. No 24400
Date